


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 17 మే 2025 పేజీలు 11


## డెంగ్యూ గురించి ప్రజలకు
# అవగాహన కల్పించాలి

### జాతీయ డెంగ్యూ అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఎల్బీనగర్ జోన్ ఇంచార్జ్,(మేజర్ న్యూస్): డెంగ్యూ జ్వరం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని,ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎంటమాలజీ అధికారులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా,ఎంటమాలజీ అధికారులు అవగాహన ర్యాలీని ఎల్బీనగర్ చౌరస్తా నుంచి చింతలకుంట వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,డెంగ్యూ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి, ఈ వైరస్ దోమల ద్వారా వ్యాపించే వైరల్ వ్యాధి అన్నారు. దీనిని నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ,దోమల ఉధృతి తగ్గించాలని,ముఖ్యంగా ఇంట్లో ఉండే పూల కుండీల్లో,

మిగతా 2లో

## మ్యాన్ హెూళ్లలో నుంచి
# బ్లాంకెట్లు.. బెడ్ షీట్లు

● నల్గొండ చౌరస్తా వద్ద డీ-సిల్టింగ్‌లో వెలికితీత ● రెండో సారి పునరావృతమైన సమస్య ● స్పెషల్ డ్రైవ్‌లో డీ-సిల్టింగ్ నిర్వహించినా వ్యర్థాలు వేయడమే కారణం ● అవగాహన కల్పించినా.. మారని తీరు ● మ్యాన్ హెూళ్లలో ఘన పదార్థాలు.. వ్యర్థాలను వేస్తున్న ప్రజలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం-2 రియాసత్ నగర్ పరిధిలోని మలక్ పేట్, నల్గొండ చౌరస్తా లో సీవరేజ్ ఓవర్ ఫ్లో ను అధికారులు అరికట్టారు. జెట్టింగ్ యంత్రాన్ని ఉపయోగించి సిల్ట్ ను బయటికి తీసి మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేశారు. ఈ ప్రాంతాల్లో తరుచూ సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫిర్యాదులు నమోదు కావడంతో అధికారులు డీ- సిల్టింగ్ పను చేపట్టారు.. అయితే మ్యాన్ హోళ్లలో నుంచి బ్లాంకెట్లు.. బెడ్ షీట్లు, బట్టలు, ప్లాస్టిక్ వస్తువులు ఇతర ఘన పదార్థాలను గుర్తించారు. ఆ కారణంగా ఆ ప్రాంతంలో సీవరేజ్ ఓవర్ ఫ్లో అవుతున్నట్టు గుర్తించారు. వాస్తవానికి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఇక్కడ డీ-సిల్టింగ్ పనులు నిర్వహించి సిల్ట్ అంతా





తొలగించారు. కానీ మళ్లీ అందులో వ్యర్థాలు వేయడం వల్ల అది పేరుకుపోయి మళ్లీ ఓవర్ ఫ్లో అయింది. ప్రజల అవగాహన లేమితో ఇలా చేయడం వల్ల సమస్య మళ్లీ ఉత్పన్నమయింది. జనాల్లో అవగాహన, వారి నుంచి సరైన సహకారం లేకుంటే ఇలాంటి స్పెషల్ డ్రైవ్ లు ఎన్ని చేపట్టినా సమస్యలు వస్తూనే ఉంటాయి. ఇక నుంచి ఎవరైనా మ్యాన్ హోళ్లలో చెత్త, వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. జలమండలి చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో సీవరేజ్ పైపు లైన్లు, మ్యాన్ హోళ్లలో డీ-సిల్టింగ్ పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మ్యాన్ హోళ్ల నుంచి భారీగా వ్యర్థాలను (సిల్ట్) బయటికి తీశారు. ఎన్నో రోజుల నుంచి ఈ వ్యర్థాలు పేరుకుపోయాయి.

మిగతా 2లో

## చెత్తకుప్పలో పసికందు మృతదేహం

### తరలివచ్చిన ప్రజలు
### జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన



జవహర్ నగర్, మేజర్ న్యూస్ః చెత్త కుప్పలో గుర్తు తెలియని గర్భస్థ శిశువు కనిపించిన ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 3వ డివిజన్ అబేద్కర్‌నగర్ కమ్యూనిటీ హాలు సమీపంలోని చెత్త కుప్పలో శుక్రవారం సాయంత్రం పసికందు మృతదేహం కనిపించింది. గుర్తు తెలియని వ్యక్తులు శిశువును కవర్లో పెట్టి పారేశారు. కుక్కలు కవర్‌ను చింపుతుండగా అటువైపు వెళ్తున్న వ్యక్తులకు శిశువు మృతదేహం కనిపించడంతో కుక్కలను తరిమినారు. ఈవిషయం అంతటా వ్యాపించడంతో ప్రజలు తండోపతండాలుగా

మిగతా 2లో

## కూకట్‌పల్లి నియోజకవర్గం
# అభివృద్ధికి సహకరించండి

### జిహెచ్ఎంసీ కమిషనర్‌ను కోరిన మాధవరం కృష్ణారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం పలు పెండింగ్ పనులకు నిధులు కేటాయించి అభివృఎద్ధికి సహకరించాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు జిహెచ్ఎంసీ కమిషనర్ ను కోరారు. శుక్రవారం నియోజవర్గం కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబిహా గౌసుద్దీన్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బాబూరావు, మాధవరం రంగారావులతో

మిగతా 2లో

# కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించండి

మొదటి పేజీ తరువాయి :
కలిసి శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం, పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు కోసం వినతి పత్రాలు అందజేశారు. ప్రధానంగా బాలానగర్, ఫతేనగర్, అల్లాపూర్, బాలాజీనగర్, కెపిహెచ్బి కాలనీ ప్రాంతాల్లో సగం వరకు పనులు పూర్తయిన వరదనీటి కాలువల నిర్మాణం పనులకు మిగతా నిధులను విడుదల చేసి పనులు వర్షాకాలం లోపు పూర్తయ్యేలా చూడాలని కోరారు. అదేవిధంగా ఫతేనగర్ వద్ద ఆర్ వో బి, ఆర్ యు బి నిర్మాణం త్వరితగతిన పనులు చేపట్టాలని కోరారు. స్మశాన వాటికల అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు. నిధుల కొరత పేరుతో గతంలో చేపట్టిన అనేక పనులను పెండింగ్లో పెట్టారని వాటిని సత్వరం చేపట్టాలని కోరారు. వీధి దీపాల నిర్వహణను గాలికి వదిలేశారని రాత్రివేళల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కొన్నిచోట్ల మిగిలిపోయిన సిసి రోడ్ల నిర్మాణం పనులు కూడా చేపట్టాలని కోరారు. డివిజన్ల వారీగా నెలకొన్న సమస్యలను ఆయా కార్పొరేటర్లు కమిషనర్ కు వినతిపత్రం రూపంలో అందజేశారు. స్పందించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్ వెంటనే కూకట్పల్లి జోనల్ కమిషనర్ కు ఫోన్ చేసి ఎమ్మెల్యే సూచించిన పనులకు సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని, అందుకు అవసరమయ్యే నిధులను కూడా మంజూరు చేయాలని సూచించారు. వారం రోజుల్లో వీధి దీపాల సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**★అదనపు అంతస్తులను మాత్రమే సీజ్ చేయండి..** కూకట్పల్లి నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాల పేరుతో సుమారు 44 భవనాలను టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారని, అనుమతులు ఉన్న ఫ్లోర్లను ఏవిధంగా సీజ్ చేస్తారని ఎమ్మెల్యే కమిషనర్ ను ప్రశ్నించారు. నియోజకవర్గంలోని అనేక కాలనీల్లో ఎలాంటి అనుమతులు లేకుండా జీరో పర్మిషన్ భవనాలు కోకొల్లలుగా ఉన్నాయని, వాటిని వదిలేసి అనుమతులు తీసుకున్న భవనాలను ఏవిధంగా సీజ్ చేస్తారని అడిగారు. దీంతో స్పందించిన కమిషనర్ కర్ణన్ జోనల్ కమిషనర్ కు ఫోన్ చేసి అనుమతులు ఉన్న ఫ్లోర్లను వదిలేసి అనుమతులు లేని అదనపు ఫ్లోర్లను సీజ్ చేయాలని ఆదేశించారు.

## అంగరంగ వైభవంగా నూతన కమిటీ సభ్యుల పదవీ బాధ్యతల స్వీకారం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కూకట్పల్లిలో ఉన్న 400 సంవత్సరాల చరిత్ర గల ప్రాచీనమైన ఆలయం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నూతన కమిటీ సభ్యులు పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం ఆలయ ఆవరణలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఆలయం సుమారు 400 సంవత్సరాల చరిత్ర గల పురాతనమైనదిగా ఇక్కడ వేంచేసియున్న శ్రీ రాములవారు భక్తుల కోర్కెలు నెరవేర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందారు. దేవాదాయ శాఖ అధికారులు నూతన సభ్యులకు నియామక పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పట్నం సునీతా మహేందర్ రెడ్డి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ లు పాల్గొన్నారు. మాధవరం శ్రీనివాస రావు (టాకిల్) మేకల సుదర్శన్, తీగల కృష్ణారావు, గుత్తికొండ వెంకట్ రావు, చెదురువల్లి శ్రీనివాస్, అంకెనపల్లి రాము, చేరుకుల రాజు యాదవ్, మునలి బాలరాజ్, అరిగే శ్రీనివాస్, గొండ్ల రవీందర్ గౌడ్, తూర్పటి కృష్ణవేణి, విద్యాకల్పన, బాషపాక నాగమణి, యంజాల సుజాత నూతన కమిటీ సభ్యులు పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, నియోజకవర్గం సీనియర్ నాయకులు, సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, సాధు ప్రతాప్ రెడ్డి, దండుగుల యాదగిరి, తూము వేణు, తూము సంతోష్, గొట్టిముక్కల దేశాల్, గూడెపు నాగరాజు, సంజీవ రావు, గోవింద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, కృష్ణ రాజ్ పుత్, మహిళా అధ్యక్షురాలు, కూకట్పల్లి గ్రామం చింతపట్ల హనుమంతరావు హాజరై నూతన సభ్యులను ఆశీర్వదించారు.

## బహదూర్‌పల్లి డబుల్ బెడ్ రూమ్ వాసులకు అండగా ఉంటాం : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ వాసులకు ఎల్లవేళలా అండగా ఉంటామని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి, లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లో పేద ప్రజల దగ్గర నుండి పైసలు వాసులు చెయ్యడన్ని సొసైటీ సభ్యులను తీవ్రంగా ఖండించారు. డబుల్ బెడ్ రూమ్ లో ఉన్న త్రాగునీటి సమస్యలు, డ్రైనేజి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి వచ్చిన నోటీసుల వల్ల ఆందోళన చెందొద్దని ఆ నోటీసులకు రిప్లై లెటర్ రాసి సంబంధిత అధికారులకు ఇవ్వాలని సూచించారు. పేద ప్రజలపై మళ్ళీ ఇలాంటివి పునరావృతం చేస్తే సాహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్,



సాదు యాదవ్, సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, బహదూర్ పల్లి సీనియర్ నాయకులు, డబుల్ బెడ్ రూమ్ సొసైటీ సభ్యులు, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : శంభీపూర్ కృష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు చిత్త శుద్ధితో కృషి చేస్తున్నాని అన్నారు. అనంతరం వివిధ ప్రాంతాలలో జరగబోయే పలు శుభకార్యాల వేడుకల్లో, వివాహ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.

## మ్యాన్ హెూళ్లలో నుంచి బ్లాంకెట్లు.. బెడ్ షీట్లు

మొదటి పేజీ తరువాయి :
దీంతో ఇవి మురుగు నీటి ప్రవాహానికి అడ్డుగా మారి మ్యాన్ హోళ్లు పొంగిపోతున్నాయి.ప్రజలు మ్యాన్ హోళ్లలో బ్లాంకెట్లు, బెడ్‌షీట్లు, ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు, వాటర్ బాటిళ్లు, ఘన పదార్థాలు లాంటి వ్యర్థాలు వేస్తున్నారు. ఒకానొక దశలో అయితే మ్యాన్ హోళ్ల నుంచి దిండ్లు, పరుపులు తీసిన ఘటనలూ ఉన్నాయి. ఇవన్నీ వేయడం వల్ల అందులో ప్రవహించే మురుగు నీరు కు ఆటంకం ఏర్పడుతుంది. అది సాఫీగా లేకపోవడంతో మ్యాన్ హోల్ మూ తల నుంచి బయటికి వచ్చి ఓవర్ ఫ్లో అవుతుంది. ప్రజల అవగాహన లేమితో ఇలా చేయడం వల్ల ఓవర్ ఫ్లో సమస్యలు వస్తున్నాయి. అదే పౌరుల నుంచి సరైన భాగ స్వామ్యం ఉంటే, ఓవర్ ఫ్లో సమస్యలు తగ్గుతాయి.ఇదే కాకుండా.. హోటళ్లు, కార్యాలయాలు, బేకరీలు, ఫుడ్ కోర్టులు, వాణిజ్య భవనాల యజమానులు, బహుళ అంతస్తు భవన సముదాయాల నిర్వాహకులు.. తమ సీవరేజ్ పైపు లైన్ ను నేరుగా జలమండలి సీవరేజ్ నెట్ వర్క్ కు అనుసంధానం చేయడంతో వాటి నుంచి వచ్చే ఆహార, వ్యర్థ పదార్థాలు మ్యాన్ హోళ్లలో చేరుతున్నాయి. సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకోకపోవడం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఫలితంగా సీవరేజ్ పైపు లైన్లపై ఒత్తిడి పెరిగి అవి ఓవర్ ఫ్లో అవుతున్నాయి. పైన పేర్కొన్న వారంతా తమ ప్రాంతాల్లో సిల్ట్ ఛాంబర్లు ఏర్పాటు చేసుకుంటే.. ఘన వ్యర్థాలు అందులోనే ఆగి మ్యాన్ హోళ్లలోకి మురుగు నీరు మాత్రమే ప్రవహిస్తుంది. తద్వారా వాటిలో నుంచి వచ్చే వ్యర్థాలు మ్యాన్ హోళ్లలో కలవకుండా ఉంటాయి. ఫలితంగా మ్యాన్ హోళ్లలో మురుగు ప్రవాహం సాఫీగా సాగి, ఓవర్ ఫ్లో వంటి సమస్యలు తలెత్తవు. వారంతా సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకోవాలని.. అర్హులైన విని యోగదారులందరూ సిల్ట్ ఛాంబర్లను నిర్మించుకోవాలని జల మండలి విజ్ఞప్తి చేస్తోంది.

## చెత్తకుప్పలో పసికందు మృతదేహం

**మొదటి పేజీ తరువాయి :**తరలివచ్చారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీస్ పెట్రోల్ మొబైల్ సిబ్బంది వచ్చి చెత్తకుప్పలోని శిశువును పరిశీలించారు. 108 అంబులెన్స్ సిబ్బంది వచ్చి మెడకు బొడ్డు తాడు చుట్టి ఉన్న శిశువును పరిక్షించగా మృతి చెందాడని తెలిపారు. అనంతరం మృత శిశువును గాంధీ ఆసుపత్రికి తరలించారు. మొబైల్ సిబ్బంది ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ సైదయ్య తెలిపారు.

## డెంగ్యూ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి :**పాత టైర్లు, ఇతర వస్తువుల్లో నీరు నిల్వఉండకుండా చూసుకోవాలని అన్నారు. డెంగ్యూ నివారణలో ప్రజలు, ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు అందరూ కలిసి పనిచేయాలని,డెంగ్యూ జ్వరం ఒక వైరల్ వ్యాధి దోమలు ద్వారా వ్యాప్తి చెందుతుంది, దీని లక్షణాలు జ్వరం,తలనొప్పి ,కీళ్లనొప్పులు ,కండరాల నొప్పులు,వికారం వాంతులు,చర్మంపై దద్దుర్లు వస్తాయని తెలిపారు.రాబోయే వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా ఇతర లక్షణాలు కూడా జ్వరం,దగ్గు,జలుబు లాగే వస్తాయి.దానిని దృష్టిలో పెట్టుకుని ముందుజాగ్రత్త చర్యగా దోమల నివారణకు ఫాగింగ్ మెషిన్లు,స్ప్రే యంత్రాలతో దోమల నివారణ చేయాలన్నారు. ఈ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ సామాజిక బాధ్యతగా ఇంటి పరిసరాల్లో దోమలు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. ఇంట్లో దోమ తెరలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ విధంగా ప్రతి ఒక్కరు ఆచరిస్తే దోమలపై యుద్ధం సాధించినట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,రుద్ర యాదగిరి నేత,సింగిరెడ్డి వేణు ,సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవ రెడ్డి,అసిస్టెంట్ ఎంటమాలజిస్టు రాంబాబు ,మణి ,రవీంద్రనాథ్ రెడ్డి, హయత్ నగర్ ,ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిల్ సూపర్వైజర్ ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్టేట్ లీడర్‌షిప్ అజెండా




బేగంపేట, మేజర్‌న్యూస్: ఏపిఏసి సైబర్ సెక్యూరిటీ ఫండ్ బేగంపేటలోని ప్లాజా హోటల్‌లో జరిగింది. ఈకార్యక్రమాన్ని టీమ్ హెడ్ సంజీవ్‌కుమార్ ప్రారంభించారు. టెక్నికల్ ప్యానెల్, సైబర్ సెక్యూరిటీ బిజినెస్ గురించి చర్చించారు. ఈకార్యక్రమంలో నగ్నిక్‌లహిరి, ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ అంకిత్ భట్నాగర్, ప్రాజెక్ట్ రిప్రజెంటెటివ్ ప్రతాప్, జీడిమెట్ల ప్రెసిడెంట్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎంఎస్ఎంఇ జాయింట్ డైరెక్టర్ మధుకర్‌బాబు, సీనియర్ కన్సల్టెంట్ సామర్‌వర్మ, ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మన్వి త్రిపాఠి, సుబ్రదీప్‌దాస్, ఎగ్జిక్యూటివ్ ముఖేష్ గులాటి, కంట్రీ రిప్రజెంటెటివ్ నందితాబరూహ్, ఎంఎస్ఎంఇ జాయింట్ డైరెక్టర్ ఎస్. విజయ్‌కుమార్, ప్రెసిడెంట్ కన్నెగంటి రమాదేవి, తెలంగాణ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాజా మహేందర్‌రెడ్డి, ఏపిఏసి సైబర్ సెక్యూరిటీ ఫండ్ అడిషనల్ డైరెక్టర్ గౌరవనీయ రాజ్‌కుమార్ ఒహట్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

## -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: తన సోదరుడు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యం లో జరిగిన సంతాప సభకు హాజరై, దివంగత నేత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడు తూ..ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు.తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి క్యామ మల్లేష్ కురుమ, చిల్కానగర్ డివిజన్ లోనీ వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



కొంపల్లి, మేజర్ న్యూస్ః చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సుమారు రూ. 27 లక్షల విలువైన 78 చెక్కులను శుక్రవారం ఆయా డివిజన్లకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా మా నాయకులు, బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని, ఆపదలో ఉన్న ఎంతోమంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించి నిరుపేదల ఆత్మబంధువుగా నిలిచారన్నారు. అనారోగ్య సమస్యతో సతమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, రషీదా మహమ్మద్ రఫీ, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పోలే శ్రీకాంత్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, నవాబ్ భాయ్, కుంట సిద్ధిరాములు, గుబ్బల లక్ష్మీనారాయణ, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య యాదవ్, నదీమ్ రాయ్, ఇస్మాయిల్, యేసు, సుధాకర్, అఖిల్, బస్వరాజ్, ప్రభాకర్ గుప్తా, విజయ్ హరీష్, గణేష్, బాల మల్లేష్, బొంబాయి శ్రీను, చిన్న, మహిళా నాయకురాలు పద్మా, సుధా, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డికి ఘన నివాళి




కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి పట్ల కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం లో రాజరెడ్డి గారి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు, గ్రామ పెద్దలు సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, పండల శివకుమార్ గౌడ్, సభ్యులు కొడకండ్ల యాద య్య, చిత్తుల కిషోర్ గౌడ్, చల్లా ప్రభాకర్, వాసుదేవ ముదిరాజ్, చల్లా వెంకటేష్, రాంగిరివార్ నర్సింగ్ రావు, ఎల్ సీటీ రాజు, దయానంద్, నాలచెరువుల జనార్దన్, సారాశ్రీధర్ ముదిరాజ్, కృత దినేష్ చల్లాసురేష్, కూరెళ్లి రఘు గౌడ్, భాస్కర్, లావణం శ్రీనివాస్, దుసరిశంకర్, చిత్తుల అవినాష్ గౌడ్, రాజు, సత్తి, కుషాయిగూడ గ్రామపెద్దలు కాసుల సురేందర్ గౌడ్, వెంకులు, తల్లా ఆనంద్ గౌడ్, చందన్న, యావపురం రవి, సారా వినోద్ ముదిరాజ్ , చల్లా నరేష్, వేణు ముదిరాజ్, పులి నరేందర్ గౌడ్, బన్నాపురం నాగరాజు, క్రాంతి, గౌతమ్ రెడ్డి, బాలకృష్ణ, శ్యామ్, అనిల్, చల్లా భాస్కర్, రాజేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి : డి.ఆర్.ఓ.వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఇంటర్మీడియేట్ అడ్వాన్సడ్ సప్లిమెంటరి పరీక్షలను ప్రశాంతంగా,సజావుగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని డి.ఆర్.ఓ. చాంబర్లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని పరీక్షల ఏర్పాట్లను సమీక్షించారు. ఈనెల22వ తేదినుంచి 29వరకు ఇంటర్మీడియేట్ అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలు జిల్లాలోని 119 పరీక్ష కేంద్రాల్లో రెండు సెషన్లలో జరుగుతాయని ఆయన చెప్పారు. ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9.00 గంటలనుంచి 12.00 గంటలవరకు , ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటలనుంచి సాయంత్రం 5.30 గంటలవరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరం పరీక్షకు 43,061 మంది విద్యార్థులు,రెండవ సంవత్సరం పరీక్షకు 31,996 మంది విద్యార్థులు మొత్తం 75,057 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని,వీరికోసం జిల్లాలో 119 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జూన్,3వ తేదినుంచి జూన్,6వ తేదివరకు రెండు సెషన్లలో (ఉదయం 9.00 గంటలనుంచి 12.00 లవరకు,మధ్యాహ్నం 2.00 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటలవరకు )ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో జరిగిన పబ్లిక్ పరీక్షలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అలాగగే ఈ పరీక్షలను కూడ విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఆశా కార్యకర్తలు,వైద్య సామాగ్రి,ఓఆర్ఎస్ ప్యాకెట్లను అన్ని కేంద్రాల్లో ఉంచాలని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని,పోలీసు శాఖ పరీక్ష కేంద్రాలచుట్టూ 144 సెక్షన్ను అమలు చేయాలని, జిరాక్స్ దుకాణాలను మూసి వేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియేట్ విద్యా శాఖ అధికారి ఒడ్డెన్న,అదనపు డిప్యూటీ కమీషనర్లు ఎన్. భాస్కర్,రాందాస్ తేజావత్తోపాటు వైద్య,ఆర్టీసి,విద్యాశాఖ, ఇండియా పోస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా..

కాప్రా, మేజర్ న్యూస్: ఈ నెల 20వ తేదీన జరగాల్సిన కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె జూలై 9 నాటికి వాయిదా పడిందని మేడ్చల్ జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు ఎర్ర అశోక్, కార్యదర్శి జె. చంద్రశేఖర్ తెలిపారు. దేశంలోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని న్యూఢిల్లీలో గురువారం జరిగిన కేంద్ర కార్మిక సంఘాల నేతల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని షిరిడీ నగర్ లో రూ 30 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమా ర్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ,బాబు, కిషోర్, కాలనీవాసులు రంజిత్ కుమార్, మురళీ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: MALKAJGIRI
O.S.No. 369 of 2025
BETWEEN:
CH. SWAROOPA & Anr.
…Plaintiff
AND
The Mandal Revenue Officer, Keesara & Ors. …Defendant
To,
All Concerned …Defendant no. 2

Please take notice that the above plaintiff filed SUIT FOR DECLARATION OF LEGAL HEIRS against you When it came up for consideration the Hon'ble Court was pleased to direct the Plaintiff to issue service of notice through Paper Publication to you and posted the matter for appearance on 10.06.2025 at 10.30 A.M. before the above Court either in person or through your Counsel. If none of the parties appear on the above date on the above court the matter will be heard as per law.

(By order of the Court)
D. MADHAVA RAO
G. VINAYA BHUSHAN
ASHISH MALATHKER
Advocates,
M/s DMR LAW CHAMBERS
#41, ISHAQ COLONY,
WELLINGTON ROAD,
SECUNDERABAD - 500015
+91 9705494531

IN THE COURT OF HONOUBLE I ADDL. JUNIOR CIVIL JUDGE,CUM VII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGA REDDY DISTRICT:: AT HAYATHNAGAR
O.S.NO 370 OF 2025
BETWEEN:
1 Bomedi Ramya Reddy W/o. Late Bomedi Sudhakar Reddy Aged about 39 years, Occ: Housewife, 2. Bomedi Naga Krithan Reddy, S/o. Late Bomedi Sudhakar Reddy Aged about 15 years, Occ: Student 3. Bomedi Rudransh Reddy S/o. Late Bomedi Sudhakar Reddy Aged about 9 years, Occ: Student 4.B o m e d i Kamalamma, W/oB. Punyam Reddy Aged about 74 years, Occ: House wife All are R/o. H.No. 5-5-130, Plot No. 41,42 Hills colony Vanasthali puram, Ranga Reddy District.
…….PLAINTIFFS.
AND
1. The Thasildhar, Abdullapurmet Mandal, Ranga Reddy District.
2. ALL CONCERNED
…..DEFENDANTS

Please take notice that the above suit is filed for declaration to declare the plaintiffs has legal heirs of Late Bomedi Sudhakar Reddy. The suit is posted to 12.06.2025 for appearance if any person or persons having any objection/claims kindly appear either in person or through an advocate in the above Court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided on merits.

// By Order of Court//
T. ASHOK , ADVOCATE
Off cum Res: H.No. 7-32/1, Sai nagar Colony, Pedda Amberpet, Hayathnagar, R.R. District.
Cell: 9848267060

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT: HYDERABAD
O.S.No. 2017 OF 2025
Between:
Smt.Moola Padma & others.
...Plaintiffs
AND
The Taltasildhar, Shaikpet Revenue Mandal, Hyderabad & others. ...Defendants
To.
All Concerned. ...Defendant No.2

Take notice that the Plaintiffs have tiled O.S.No.2017 of 2025 on the file of the Hon'ble V Junior Civil Judge, City Civil Court, at Hyderabad, seeking to declare the Plaintiffs as the legal heirs of Late Moola Mohan Goud. The said case stands posted to 18-06-2025, at 10-30 A.M. If any person or persons having any right, claim. interest or objection, may appear before the lion'ble Court on the 18-06-2025 and if you fail to appear on the said date, the case will be heard and decided in your absence.

( BY ORDER OF THE COURT )
P. Purushotham Reddy
Advocate
Flat No.304 A. Santosh Arcade, Netaji Nagar, Gaddiannaram, Dilsuknagar,
Hyderabad-500 060.
(M) 98490 14081

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL' JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGAREDDY DIST. AT : HAYATHNAGAR
O.S.NO. 265 OF 2025
Between:
Gajji Umesh and 7 others
...Plaintiffs
And
1. The Tehsildar, Hayathnagr Mandal, Hayathnagar, Rangareddy Dist, Hyderabad
2. All Concerned
3.Gajji Mallesh ...Defendants

Please take the notice that the above Plaintiffs Gajji Umesh and 7 others haveinstituted the above suit as they are the Legal Heirs of Late.Gajji Venkata Swamy S/o. Late. Gajji Balaiah and Late. Gajji Kamalamma W/o. Late. Gajji Venkata Swamy (Legal Status), you are hereby summoned to appear before this Hon'ble Court in- person or through an advocate on 02-06-2025 at 10.30 a.m. to answer the same, failing which, the case will be decided as ex-parte.

(BY ORDER OF THE COURT)
B. RAMASUBRAMANYAM
Y. LAKSHMI NARAYANA
K.V.L NARASIMHA RAO
T. RAMAKRISHNA
ADVOCATES
PLOT NO.17/1, SBH COLONY,
NEAR KRISHNAPURI COLONY,
WEST MARREDPALLY,
SECUNDERABAD-26

# మెడికవర్ హాస్పిటల్‌లో..

# అరుదైన బ్రెయిన్ స్టెమ్ ట్యూమర్ శస్త్రచికిత్స విజయవంతం

## 7ఏళ్ల విదేశీ బాలుడికి జీవితం పునరుద్ధరణ







హైదరాబాద్, మేజర్ న్యూస్: మెడికవర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ లోని నిపుణుల బృందం అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, 7 ఏళ్ల విదేశీ చిన్నారి ఖాజా (పేరు మార్చబడింది) జీవితాన్ని రక్షించింది.గతంలో అనేక ఆసుపత్రులలో చికిత్స కోసం ప్రయత్నించి న, ట్యూమర్ స్థానం సంక్లిష్టంగా ఉండటంతో శస్త్రచికిత్స సాధ్యపడదని నిరాకరించారు.ఈ చిన్నారి మెదడు స్టెమ్ ప్రాంతంలో అరుదైన ప్రమాదకరమైన ట్యూమర్ ఉన్నట్లు గుర్తించబడింది. మెదడు స్టెమ్ అనేది అత్యంత సున్నితమైనది ,తీవ్ర న్యూరోలాజికల్ సమస్యలకు దారితీస్తుంది.ఈ క్లిష్టమైన కేసును డా. శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరో, స్పైన్ సర్జన్ స్వీకరించి, అత్యాధునిక సాంకేతిక పరికరాలతో సహా (ఇన్ట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్, న్యూరో మైక్రోస్కోప్, అత్యంత జాగ్రత్తగా శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ట్యూమర్ పూర్తిగా తొలగించబడింది చిన్నారికి న్యూరాలాజికల్ సమస్యలు ఎదురవలేదు. అంతేకాక, శస్త్రచికిత్స తర్వాత పోస్ట్ ఆపరేటివ్ పిల్లల ఐసీయూ కీలక భూమిక పోషించింది. చిన్నారి ఆరోగ్యం మెరుగుపడేందుకు మైక్రో లెవెల్ మానిటరింగ్, వెంటిలేటరీ మద్దతు న్యూరో ప్రొటెక్షన్ పద్ధతులతో చికిత్సను కొనసాగించారు .బ్రెయిన్ సర్జరీ తరువాత పిల్లల చికిత్స చాలా సున్నితమైనది. ప్రతి నిమిషం ప్రతి పరిణామాన్ని సమీక్షిస్తూ మేము చికిత్సను ముందుకు తీసుకువచ్చామని చెప్పారు. డా. జనార్దన్ రెడ్డి, హెచ్.ఓ.డి, పీడియాట్రిక్ ఐసీయూ.బహుళ విభాగాల సమన్వయం, ప్రత్యేకమైన పీడియాట్రిక్ ఐసీయూ వాతావరణం ఖాజా త్వరితంగా కోలుకోవడం లో కీలకంగా మారిందని అన్నారు.ఈ విజయాన్ని గురించి డా. రవీందర్ రెడ్డి పరిగి, హెచ్.ఓ.డి, పిల్లల విభాగం మాట్లాడుతూ, పిల్లల వైద్యంలో శస్త్రచికిత్స మాత్రమే కాకుండా,వారి మనోభావాలకు భరోసా కలిగించే విధంగా ఓ శ్రద్ధ గల చికిత్సా వాతావరణం కల్పిస్తాం. ఖాజా కేసు మా టీమ్ యొక్క సమిష్టి నైపుణ్యానికి ఉదాహరణఅన్నారు.శస్త్రచికిత్స అనంతరం ట్యూమర్ లొ-గ్రేడ్ గా నిర్ధారించబడింది. ప్రస్తుతం ఖాజా రేడియేషన్ చికిత్స పొందుతూ త్వరితంగా కోలుకుంటున్నారు. ఈ అరుదైన విజయకథ మెడికోవర్ హాస్పిటల్స్లు అత్యాధునిక న్యూరోసర్జరీ,పిల్లల వైద్యంలో నిపుణులుగా నిలిపింది.అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞు లైన వైద్య బృందం సమన్వయంతో పునర్జీవితం పొందిన ఈ చిన్నారి కథ, నమ్మకానికి మారుపేరు గా నిలుస్తోంది.

# అభినందన



వాడేపల్లి లలిత్(గల్లీ బోయ్స్ టీం)ను అభినందించారు ఏ.వినయ్‌కుమార్.గాంధీనగర్‌లో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో తొలిరోజు లలిత్ చూపిన ప్రతిభను వినయ్‌కుమార్ అభినందించారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించిన ఉప్పల



హయత్ నగర్, మేజర్ న్యూస్: నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడలో సహభావన టౌన్షిప్ లో బ్యాట్మెంటన్ కోర్టును టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. అడ్వకేట్ ఫణి కుమార్, కాంగ్రెస్ లీడర్ నరేష్, ప్రగతి, చైతన్య, శరత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఎస్ సి ఎస్ సి భాగస్వామ్యంతో....

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రోడ్డు భద్రత ఆర్థిక భద్రతా అవగాహన కార్యక్రమం

గచ్చిబౌలి,మెజా న్యూస్ : శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ () మరియు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కలిసి రోడ్ సేఫ్టీ మరియు ఆర్థిక భద్రత గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా, వారు రోడ్డు వినియోగదారులకు ట్రాఫిక్ నియమాలను పాటించమని సూచించి, ప్రమాదాల వల్ల వచ్చే ఆర్థిక నష్టాల గురించి అవగాహన కల్పించారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బృందం మరియు ట్రాఫిక్






వాలంటీర్లు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత మరియు ఆర్థిక భద్రతను పాటించడం యొక్క ప్రాముఖ్యతను చెప్పే ఫ్లకార్డులను ప్రదర్శించారు. ప్రచారకులు వాహనదారులు మరియు డ్రైవర్లతో సంభాషించారు, ట్రాఫిక్ చట్టాలపై వారికి సలహా ఇచ్చారు మరియు ప్రమాదాల వల్ల కలిగే ఆర్థిక పరిణామాలను వివరించారు, తద్వారా బీమా అవసరాన్ని చెప్పారు.సైబరాబాద్ ఏసిపి కె.సత్యనారాయణ అవగాహన సెషన్ను నిర్వహించారు, ప్రమాదాలకు గల కారణాలు అవి కుటుంబాలను ఎలా ప్రభావితం చేస్తాయి మరియు వారి ఆర్థిక జీవితాలను ఎలా దెబ్బతీస్తాయి అనే దానిపై ఆయన దృష్టి సారించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎం.డి అండ్ సీఈఓ కాస్పర్స్ జె.హెచ్ . క్రొమ్మెహౌట్ , ఉమెన్స్ సేఫ్టీ కౌన్సిల్ సీనియర్ మేనేజర్ లలితా టిమ్స్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ జీవితాలను కుటుంబాలను రక్షించడంలో రోడ్ సేఫ్టీ ఫైనాన్షియల్ ప్రొటెక్షన్ ఒకే నాణే యొక్క రెండు ముఖాలు. ఈ ప్రయత్నం ద్వారా, మేము పౌరులకు గుర్తుచేస్తున్నాము హెల్మెట్ రోడ్ మీద జీవితాలను రక్షించగలిగినట్లే, లైఫ్ ఇన్సూరెన్స్ కుటుంబాలకు ఒక ఫైనాన్షియల్ హెల్మెట్ లాగా పనిచేస్తుందని తెలిపారు.ప్రమాదాలు ఒకరి కుటుంబాన్ని ఎలా దుర్బలంగా మారుస్తాయో ప్రజలకు అవగాహన కల్పించాలనుకుంటున్నాము. కాబట్టి నివారణ మరియు బీమా అవసరం ప్రజల జీవితాల్లో కీలక పాత్ర పోషిస్తుంది.

# రాచకొండ సీపీని కలిసిన చిన్నారి




హయత్ నగర్, మేజర్ న్యూస్ః రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును శుక్రవారం వికాస్ ఐఐటీ ఒలంపియాడ్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న హ్రావితిక అనే విద్యార్థిని సీపీ కార్యాలయంలో కలిసింది. తాను భవిష్యత్తులో ఐపీఎస్ అవుతానని చెప్పడంతో సంతోషించిన రాచకొండ కమిషనర్ త్వరలోనే టైలర్ ను మీ ఇంటికి పంపించి నీకు యూనిఫామ్ కుట్టిస్తానని అన్నారు. దీంతో చిన్నారి సంతోషం వ్యక్తం చేసింది.

# చెరువులో మురుగు కలవకుండా చర్యలు తీసుకోవాలి

హయత్ నగర్, మేజర్ న్యూస్: చెరువులో మురుగు నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్ పరిధిలోని పెద్ద చెరువును పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి మరియు హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి అధికారుల సమన్వయంతో పూర్తిస్థాయిలో పర్యవేక్షించి వెంటనే సమస్యకు చెక్ పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పరిసర ప్రాంతాల కాలనీ సభ్యులు శేఖర్ రెడ్డి, వేమన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బిజెపి నాయకులు మొరిశెట్టి సంతోష్, కవితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వర్లుకు సన్మానం

హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు ఈ విద్యా సంవత్సరంలో మూడు విశేష పురస్కారాలను అందుకోగా, కళాశాల, సాంకేతిక విద్యా కమిషనర్ ఎ.శ్రీదేవసేన ఆయనను సన్మానించారు. తెలంగాణ బెస్ట్ సైకాలజిస్ట్ అవార్డు, టీచర్ ఇన్స్పిరేషన్ అవార్డు, టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డులను వెంకటేశ్వర్లు అందుకోగా, శుక్రవారం కమిషన్ ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వర్లు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డాక్టర్ పి. బాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తీసిన పునాదులు మూయకపోతే ఆందోళన తప్పదు

## -కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సాయిరాం నగర్ కాలనీలోని విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి కర్మన్ఘాట్ చౌరస్తాలోని కొలీషియం మాల్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల పొడవున పలు కాలనీ ప్రధాన రహదారులకు అడ్డంగా ఏర్పాటు చేయనున్న హై టెన్షన్ విద్యుత్ వైర్ల ఏర్పాటు ఆలోచనను విరమించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని స్థానిక డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని బాధిత కాలనీవాసుల ఫిర్యాదు మేరకు సాయిరాం నగర్, ప్రెస్ కాలనీ, మల్ రెడ్డి రంగారెడ్డి నగర్, ఉదయ్ నగర్ కాలనీలలో పాదయాత్ర నిర్వహించి కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తే విధంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్తు వైర్ల పునాదులు పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సాయిరాం నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి హై టెన్షన్ వైర్లు పలు కాలనీ ప్రధాన రహదారుల మీదుగా కొలీషియం మాల్ వరకు ఏర్పాటు చేయటంతో కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. బైరాములు కూడా విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి కేవలం అర కిలోమీటర్ పొడవున మాల్ వరకు విద్యుత్ వైర్లు ఏర్పాటు చేస్తే తమకు, ఇతర కాలనీ వాసులకు కూడా ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి. విద్యుత్తు లైన్ ఏర్పాటు పునాదులు ఆలోచనను విరమించుకోవాలని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే స్థానిక కాలనీ వాసులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ప్రభుత్వ కార్యక్రమాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎలక్ట్రిసిటీ ఏ.ఈ శ్రీనివాస్, బిజెపి చంపపేట్ డివిజన అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, ముత్యాల వీరారెడ్డి, వేణు గౌడ్, న్యూ పద్మనగర్ కాలనీ అధ్యక్షులు అల్లంపల్లి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ డిల్లీ వెంకటేష్, మాజీ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ విజయ్ ఆనంద్ రెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రావు, యాదయ్య, నగేష్, శ్రీనివాస్ యాదవ్, మోహన్ రెడ్డి, పద్మ నగర్ కాలనీ అధ్యక్షులు జయవర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సుధాకార్, శ్రీనివాస్ గుప్తా, మరియు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ సహకారంతో జవహర్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. 5వ డివిజన్‌లోని జ్యోతిరావుపూలే కాలనీలో మాజీ డిప్యూటి మేయర్ సహకారంతో, కాలనీవాసుల సొంత నిధులు సుమారు 10 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత కార్పొరేటర్ ఎకే మురిగేష్ ప్రజా సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఎక్కడి సమస్యలను అక్కడే గాలికి వదిలేశారని, 5 ఏళ్లు ప్రజలకు మాయమాటలు చెప్పి మాయమైపోయారని విమర్శించారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. డ్రైనేజీ పనులు పూర్తైన తర్వాత సీసీ రోడ్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఇంచార్జి తొటకూర వజ్రేష్‌యాదవ్ జవహర్‌నగర్ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకవచ్చి ఆదర్శ జవహర్‌నగర్ కార్పోరేష్‌న్‌గా తీర్చిదిద్దుతారని తెలిపారు.



ఈకార్యక్రమంలో నాయకులు సింగన్న బాలరాజ్ పటేల్, శ్రీమన్నారయణ, రామ్మోహన్, శ్రీకాంత్, రామకృష్ణ,చంద్రమౌళి, సుధాకర్, పవన్, మాధవ్, మహేశ్వరి, మల్లమ్మ, విజయ, లక్ష్మి, కల్పన, మనమ్మ, బస్తి వాసులు తదితరులు పాల్గోన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ

### జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన బొంతు శ్రీదేవి




కాప్రా, మేజర్ న్యూస్: జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాప్రా కార్యాలయంలో ర్యాలీ నిర్వహించారు. జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్ వి. కర్నన్ ఆదేశానుసారం డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణలో అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి. రమేష్ అధ్యక్షతనలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి విచ్చేసి అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కాప్రా సర్కిల్ కార్యాలయం నుండి కమలానగర్ మీదిగా ఈసీఐఎల్ చౌరస్తా వరకు ప్లకార్డ్స్ పట్టుకొని నినాదాలుచేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలలో నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలన్నారు. నీటి నిలువెలపై మూతలు ఉంచుకోవాలని, వ్యాధి బారిన పడిన వారు వెంటనే దగ్గరలోని బస్తీ దవఖానాలో ట్రీట్ మెంట్ పొందాలని సూచించారు. కాప్రా అసిస్టెంట్ ఎంటామాలజిస్ట్ డి. రమేష్ మాట్లాడుతూ జాతీయ డెంగ్యూ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. డెంగ్యూ వ్యాధి ఆడ ఎడిస్ దోమ ద్వారా వ్యాప్తి చెందే వైరల్ డిసీస్ అని, ఇది వచ్చినప్పుడు తీవ్ర మైన జ్వరం, తలనొప్పి, కంటి వెనుక భాగంలో నొప్పి, చర్మంపై దద్దుర్లు ఏర్పడుతూ అప్పుడప్పుడు రక్తస్రావం కూడా జరిగే అవకాశం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో లోకల్ లీడర్స్ శానిటేషన్ విభాగం సానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్, శానిటేషన్ స్టాఫ్ తోపాటు ఎంటమాలజీ సూపర్వైజర్స్,ఎంటమాలజి స్టాఫ్, ఇన్ సెట్ కలెక్టర్స్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కొబ్బరి కాయలు, పూజాద్రవ్యాలు అమ్ముకొనేందుకు వేలం పాట

### రూ 3,52,000 కు వేలం పాట దక్కించుకున్న యాదమ్మ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలో గల శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కొబ్బరి కాయలు, పూజాద్రవ్యాలు అమ్ము కొనేందుకు శుక్రవారం వేలం పాటను నిర్వహించారు. దేవాదా య ధర్మాదాయ శాఖ అధికారి కె.వెంకన్న, ఆలయ కార్యనిర్వ హణాధికారి ఎబి రవీంద్ర రెడ్డి సమక్షంలో వేలం పాటను నిర్వ హించగా, యాదమ్మ అనే మహిళ వేలం పాటను రూ 3,52,000 (అక్షరా మూడు లక్షల యాభై రెండు వేలు)కు దక్కించుకున్నారు. వేలం పాటను దక్కించుకున్న వారు నిబం ధనలు మేరకు ఈ నెల 17, 2025 నుంచి, 16 మే 2026 వరకు ఒక ఏడాది పాటు ఆలయ సమీపంలో కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాలు అమ్ము కొవచ్చునని రవీంద్రరెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో



అర్చకులు ముదుంబై వెంకట రమణాచార్యులు, తులసి వెంకట రమణాచార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాది శంకర్, హేమంత్ కుమార్, సురేష్ కుమార్ సింగ్, రవీంద్రారెడ్డి, అనిత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసాహెబ్‌నగర్ లోని శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం జాతరను పురస్కరించుకొని పిసిసి మాజీ కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ త్రినేత్ర ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, కృష్ణాగౌడ్, ముద్దగౌని చంద్రకాంత్‌గౌడ్, మనీష్‌గౌడ్, నాగరాజు, మహే శ్, కోటేష్, సాయి, శాండి, అశీష్, మణి పాల్గొన్నారు.

# సమాచార కమిషనర్లకు సన్మానం





రాష్ట్ర సమాచార కమిషనర్లుగా నియమితులైన రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ పబ్లిక్ రిలేషన్ (పిఆర్ఒ) ఆఫీసర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, మొహిసిన పర్వీన్, దేశాల భూపాల్ , పివీ శ్రీనివాసరావు లను సీనియర్ జర్నలిస్ట్ ,తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు తో పాటు సీనియర్ జర్నలిస్ట్ పి జంగారెడ్డిలు కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వెంకన్న బ్రహ్మోత్సవాలు..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గంలోని రామ్ నగర్ డివిజన్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, ఆలయ ఈవో అన్నపూర్ణ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ ముదిరాజ్, కార్యదర్శి దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదిగొండ మురళి, ఇంద్రసేనారెడ్డి, గోక నవీన్, మీడియా ఇన్చార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, ఎర్రం శేఖర్, పివి రాజు, సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, అమర్, సాయి చాణిక్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# నృత్యం, సంగీతం...



ముషీరాబాద్, మేజర్ న్యూస్ ః సుప్రజ, దీక్షిత, చరిత, శ్రీ, కుందా ఈశ్వరి, కుందా మహిత, బాలలచే సం ప్రదాయ నృత్యాలు త్యాగరాయ గాన సభలో శ్రీవాణి మ్యూజిక్ అకాడమీ వేడుక త్యాగరాయ గానసభ వేదికపై అలరించాయి. ధూళిపాళ తోజోరాం,తాత ఉషా రఘురాం, ఎన్.సీతారత్నం, ఐశ్వర్యల సంగీత కార్యక్రమం సమ్మోహనంగా సాగింది.

## ఆపరేషన్ సింధూర్ విజయంపై తిరంగా ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చిన సికింద్రాబాద్ బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: శనివారం సాయంత్రం 5 గంటలకు ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం నుండి వివేకానంద విగ్రహం వరకు తిరంగా ర్యాలీ సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ మరియు త్రివిధ దళాలకు సెల్యూట్ చేస్తూ వారికి సంఘీభావంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. అలాగే యుద్ధంలో మరణించిన వీర జవాన్లకు నివాళులు అర్పించడం జరుగుతుంది. పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన రీతిలో బుద్ధి చెప్పి ప్రపంచ దేశాల మన్ననలను పొందిన మన ఆర్మీ సిబ్బందికి నడిపించిన మహా నాయకుడు నరేంద్రమోడీకి అభినందనలు తెలియజేస్తూ సికింద్రాబాద్ హైదరాబాద్ భారత పౌరులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు జి. భరత్ గౌడ్ మరియు ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బీజేవైఎం అధ్యక్షుడు శివాజీ, శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గిరి, అంబాల రాజేశ్వర రావు, హనుమంతు ముదిరాజ్, బోండం ఉపేందర్, స్థానిక బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## అమెరికా కాన్సులేట్ – వై-యాక్సిస్ ఫౌండేషన్ అవగాహన ఒప్పందం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా విద్యార్థుల కోసం మరో పెద్ద అవకాశం తెరుచుకుంది. అమెరికా కాన్సులేట్ జనరల్, హైదరాబాద్ మరియు వై-యాక్సిస్ ఫౌండేషన్ మధ్య ఎడ్యుకేషన్ యు.ఎస్. ఏ. సేవల కోసం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంతో హైదరాబాద్లోని వై-యాక్సిస్ ఫౌండేషన్ ఎడ్యుకేషన్ యు.ఎస్. ఏ. సేవలు అందించే ఏకైక కేంద్రంగా మారింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని వై-యాక్సిస్ ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, వై-యాక్సిస్ ఫౌండేషన్ ట్రస్టీ జేవియర్ అగస్టిన్, డైరెక్టర్ సబీనా జేవియర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెన్నిఫర్ లార్సన్ మాట్లాడుతూ, అమెరికాలో చదవాలనుకునే విద్యార్థులకు నిష్పాక్షిక, ఖచ్చితమైన, తాజా సమాచారం అందించడానికి ఎడ్యుకేషన్ యు.ఎస్. ఏ. సేవలు అత్యంత అవసరమని వారు పేర్కొన్నారు. ఇప్పుడు వై-యాక్సిస్ ఫౌండేషన్తో కలిసి పని చేయడం మాకు గర్వంగా ఉంది, అన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా, విద్యార్థులకు అమెరికా యూనివర్సిటీల వివరాలు, అందుబాటులో ఉన్న కోర్సులు, స్కాలర్షిప్స్, అడ్మిషన్లు, వీసా సమాచారం తదితర సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంటాయి. ట్రెయిన్డ్ అడ్వైజర్లు విద్యార్థులకు ఒకటో ఒకటి ప్రతి దశలో మార్గదర్శకతను అందిస్తారు. వై-యాక్సిస్ ఫౌండేషన్ ట్రస్టీ జేవియర్ అగస్టిన్ మాట్లాడుతూ, అమెరికాలో విద్యకు లక్షలాది మంది యువత కలలు కంటున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఆ కలలకు మరింత దగ్గర కావచ్చు, అన్నారు. ఈ కొత్త ఒప్పందం ద్వారా, భారత విద్యార్థులకు నాణ్యమైన సలహాలు, సందేహ నివారణ సేవలు అందించి, విద్యారంగంలో వారిని ముందుకు నడిపించడానికి దోహదపడుతుందన్నారు.

## 'నీవీ చారిటబుల్ ట్రస్టు'

### జూనియర్స్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం!




ముషీరాబాద్,మేజర్న్యూస్ ః గాంధీనగర్ డివిజన్లో 14సంవత్సరాల లోపు బాలలకు 2రోజుల క్రికెట టోర్నమెంట్ గాంధీనగర్ శ్రీనివాస్ గ్రౌండ్లో బాలల కోలాహలం, చప్పట్లు, ఈలల మధ్యప్రారంభమైంది. మొత్తం 14జట్లు ఈ పోటీలో పాల్గొంటున్నాయి. గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని, సికింద్రాబాద్ బీజేపీ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏ.వినయ్కుమార్ ఆధ్వర్యంలో ఈ టోర్నఎమెంట్ జరుగుతుంది. నీవీ (వెలుగు)చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. బాలలు ఎంతో ఉత్సాహంతో ఈ పోటీల్లో పాల్గొంటున్నారు బాలల పేరెంట్స్, గాంధీనగర్ యువత పెద్ద సంఖ్యలో గ్రౌండ్లో సందడి చేయడం కన్పించింది.

## పాటలు..పద్యాలు...!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃస్వరరంజని సాంస్కృతిక సంస్థ ఫౌండర్ ,సింగర్ ఏ.సౌమిత్రి,త్రివేణి సంగమం అసోసియేషన్ ఫౌండర్ డా.రాజారామన్న -సంయుక్త ఆధ్వర్యంలో పాటకు పట్టాభిషేకం శీర్షికన త్యాగరాయగానసభలో పాటల విభావరి జరిగింది. వేటూరి రమాదేవి, పింగళిలక్ష్మి,డా.స్వర్ణ,అనురాధ, తాళ్లూరి సరిత,మల్లాది ఉష, ఉప్పల హనుమంతరావు, జయంత్ కుమార్ పాటలను ఆలపించారుశ్రీమాతా సద్గురు మ్యూజిక్ డాన్స్ అకాడమీ డైరెక్టర్ , ఆధ్యాత్మికవేత్త బీకే అపర్ణ అతిథిగా హాజరయ్యారు.

ఎన్టీఆర్ పాటలు-పద్యాలుః .లక్ష్మిపద్మజ, బాంబే శ్రీదేవి,నర్మద,రమాప్రభ,చంద్రతేజ,రాధారాణి,స్వరకళ్యాణి వీకే దుర్గ,ఆర్.జ్యోతి ,ఆదినారాయణ -ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పాటలు-పద్యాలు కార్యక్రమం త్యాగరాయగానసభలో సమ్మోహనంగా సాగింది

## నివాళి




సీనియర్ పాత్రికేయుడు,ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు జాతీయ అధ్యక్షుడు కే.విక్రమరావు సంతాప సభ త్యాగరాయగానసభలో జరిగింది. నగరంలో పలువురు జర్నలిస్టులు పాల్గొని ఘననివాళులు అర్పించారు.

**-ముషీరాబాద్ ,మేజర్న్యూస్**

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శేఖర్ను పరామర్శించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: టీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు గరికపో గుల చంద్రశేఖర్ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే ఆయన్ను సికింద్రాబాద్లోని రైల్వే హాస్పిటల్కి తరలించారు. వైద్యులు తక్షణ చికిత్స అం దించి ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని తెలపారు. ఈ విషయాన్ని తెలిసిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ హాస్పిటల్కి వెళ్లి చంద్రశేఖర్ను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## లావణ్యకు గణితంలో పీహెచ్డి

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని లావణ్య కె. డాక్టరేట్ కు అర్హత సాధించారు. లై బీజగణిత పద్ధతి ఉపయోగించి వివిధ సమరూప బిందువు సమూహాలకు చెందిన అణువుల యొక్క అధిక నాణ్యత కంపన పౌన:పున్యాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. సిమెట్రీ-అడాప్టెడ్ లై ఆల్జీబ్రాయిక్ పద్ధతుల ద్వారా అణువులలో వైబ్రేషనల్ స్పెక్ట్రాను మోడలింగ్ చేయడానికి ఒక కొత్త గణిత విధానాన్ని ఈ పరిశోధన అందించింది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ జె. విజయశేఖర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ లావణ్య శోధన సైద్ధాంతిక స్పెక్ట్రోస్కోపీలో గణనీయమైన పురోగతిని అందించడమే గాక, కంపన శక్తి స్థాయిలను అంచనా వేయడంలో మెరుగైన ఖచ్చితత్వం, గణన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు. ఈ పరిశోధన లీనియర్,నాన్-లీనియర్, ఐసోటోపో లోగ్ నిర్మాణాలతో సహా విభిన్న పరమాణు వ్యవస్థలను అన్వేషిస్తుందన్నారు. ఇది వివిధ సిమెట్రీ పాయింట్ గ్రూపులలో మొట్టమొదటి క్రమబద్ధమైన అధ్యయనాన్ని సూచిస్తున్నట్టు తెలియజేశారు. డాక్టర్ లావణ్య సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా కురుమ భవన నిర్మాణానికి భూమి పూజ



కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ బీరప్ప గడ్డలో శుక్రవారం కురుమ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమ హాజరైనారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కురుమ, క్యామ మల్లేశం కురుమ, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరిగే రమేష్ కురుమ, రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ, ఎన్ ఐఎన్ డైరెక్టర్ ఆవుల లక్ష్మయ్య కురుమ, డిప్యూటీ కమిషనర్ బండారు హనుమంతు కురుమ తదితరులు పాల్గొన్నారు

## డెంగ్యూపై అవగాహన




హయత్ నగర్, మేజర్ న్యూస్ః వరల్డ్ ఇంటర్నేషనల్ డెంగ్యూ డే సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ఆరోగ్య శాఖ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం చంద్రపురి కాలనీ కమిటీ హాల్లో సమావేశం ఏర్పాటు చేసిన డెంగ్యూ నివారణ తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ హోవనంచి (సోర్స్ రిడక్షన్) పద్ధతులు పాటించడం ద్వారానే డెంగ్యూ దోమల ఉత్పత్తిని నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజలందరూ ప్రతి శనివారం 'డ్రై డే'గా పాటించి, కూలర్లలో, ప్లాస్టిక్ బాటిల్స్లో, పాత డబ్బాల్లో నిల్వ నీటిని పారబోయాలని చెప్పారు. పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకుంటేనే మనం డెంగ్యూ వంటి వ్యాధులను నియంత్రించగలమని సూచించారు. వివిధ కాలనీ వాసులు ప్రత్యక్ష చర్చల ద్వారా డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించారు. మన నగరాన్ని డెంగ్యూ రహితంగా మార్చడం మనందరి బాధ్యత. జీహెచ్ఎంసీ తరఫున ప్రతిరోజు వివిధ కాలనీలో మేము మబ్బు ప్రదేశాల్లో ఫోగింగ్, లార్విసైడ్ స్ప్రేలు చేస్తున్నామని పేర్కొన్నారు. దోమల నివారణతో పాటు డెంగ్యూ వ్యాధిని అరికట్టగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎంటమాలజీ అధికారులు మాధవ్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, ఎంటమాలజీ సిబ్బంది, చంద్రపురి కాలనీ, సూర్యోదయం నగర్ కాలనీ, సరస్వతి నగర్ కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి, వేమారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ రావు నగర్ మైదానంలో కళాసిల్క్స్ మేళ వస్త్ర ప్రదర్శన ఏర్పాటు

- చేనేత వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్న కళా సిల్క్స్ మేళ... - మగువల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు





కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ మైదానంలో ఏర్పాటు చేసిన కళాసిల్క్స్ మేళ వస్త్ర ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 62 మంది హస్త కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువులు ఇక్కడ లభ్యమవుతాయి. కొండపల్లి బొమ్మలు,ఏటి కొప్పక ప్రతిమలు, ఆకర్షణీయమైన ముత్యాల దండలు,మగువల మనసు దోచే కళాత్మకమైన అభరణాలు,గృహాలను అందంగా అలంకరించుకు నేందుకు వివిధ రకాల గృహోపకరణాలు, లెదర్, జూట్ బ్యాగ్లు,వివిధరకాల ఆయుర్వేద ఔషధాలు, స్వచ్ఛమైన సాండిల్ అగర్బత్తిలతో ఎన్నో రకాల వస్తువులు ఇక్కడ అందుబాటులో ఉంచారు. వస్త్ర ప్రియులకు నాణ్యమైన చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువలను అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో నాణ్యమైన వస్త్రాలు, వస్తువులు ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు దొరుకుతాయని కళా సిల్క్స్ మేళ నిర్వాహకులు వికాస్ జైన్ తెలిపారు.వినియోగ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సామాన్య,మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఉండే ఈ మేళాలో దేశంలోని పేరెన్నిక గల ప్రాంతాల నుండి నేరుగా చేనేత కార్మికులు తయారు చేసిన మన్నిక గల వస్త్రాలను అందిస్తారని చెప్పారు.ఈ మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్,హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్,లినెన్ శారీస్,కలంకారీ శారీస్,బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్,డిజైనరీ బ్లౌజెస్,లక్నో చికాన్,బనారస్ శారీస్,ఖాదీ మెటీరి యల్, వన్రామ్ గోల్డ్ జ్యువెల్ల రీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు వినియోగ దారులకు సరసమైన ధరలకే అందుబాటులో ఉన్నాయన్నా రు. నాణ్యమైన చేనేత వస్త్రాలను ఆదరించి కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు

చేతి వృత్తిదారులకు ప్రోత్సహిద్దాం

చేతి వృత్తులు, హైండ్లుమ్ వస్త్రాలు, హస్తకళకారులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కళాసిల్క్స్ వస్త్ర ప్రదర్శన నిర్వహకుడు వికాస్ జేన్ చెప్పారు. అంతరించి పోతున్న మన కళలను ఆదరించేందుకు మనమం దరం చేతి వృత్తి, హస్తకళ చేనేత వస్తువులను వినియో గిస్తేనే మనం వారిని ప్రోత్స హించినట్టు అవుతుంద న్నారు.

చేనేత హస్త కళలను ప్రభుత్వం ప్రోత్సహం అవశ్యం: కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్







చేనేత హస్త కళలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. ఎఎస్ రావు నగర్ సొసైటి గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కళాసిల్క్ చేనేత హస్తకళల ప్రదర్శనను ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేనేత హస్తకళాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి ప్రదర్శన ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఇందులో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల కళాకారులు తయారు చేసిన కళారూపా లను ఇందులో ప్రదర్శించడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

చేనేత హస్తకళలను ప్రజలు ఆదరించాలి: పత్తి కుమార్

చేనేత హస్తకళలను ప్రజలు ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పత్తి కుమార్ కోరారు. ఏ ఎస్ రావు నగర్ సొసైటి గ్రౌండ్లో కళాసిల్క్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ ప్రదర్శనను ఆయన సందర్శించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా చేనేత హస్త కళలను నూతనంగా రూపొందించడం అభినందనీయమన్నారు. చేనేత వస్త్రాలను ప్రజలు వినియోగించి, ఆదరించాలన్నారు.

# యుఎస్‌లో సృజనాత్మక కెరీర్‌ను ప్రారంభించాలా : ఓ,పి వీసా కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే..



హైదరాబాద్, మేజర్ న్యూస్ : అమెరికన్ సృజనాత్మక పరిశ్రమ ప్రపంచ ఆలోచనలకు విభిన్న స్వరాలకు విలువ ఇస్తుంది. కానీ ప్రతిభ ఒక్కటి మాత్రమే సరిపోదు. చట్టబద్ధంగా పనిచేయడానికి మీకు సరైన వీసా కూడా అవసరం. మీకు ఓ,పి వీసాల నుంచి ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. ఇవి కళలు, వినోదం క్రీడా పరిశ్రమలలోని వ్యక్తుల కోసం రూపొందించబడ్డాయి. గెహిస్ ఇమ్మిగ్రేషన్ ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్ అందించిన ఈ గైడ్ మీకు సహాయం చేయనుంది ఓ,పి వీసాల మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోండి మీ నేపథ్యానికి ఏది సరిపోతుందో చూడండి.యుఎస్ లో మీ కెరీర్‌ను ఎలా దరఖాస్తు చేసుకోవాలో ఎలా ప్రారంభించాలో తెలుసుకోండి యుఎస్ లో పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్న కళాకారులు, వినోదకారులు అథ్లెట్లకు ఓ,పి వీసాలు అత్యంత సాధారణ ఎంపికలు అయితే, సృజనాత్మక నిపుణులు వ్యవస్థాపకులు పరిగణించ వలసిన మరో శక్తివంతమైన వీసా విభాగం ఉంది: అది ఎల్- 1 వీసా... ఎల్-1 వీసా అనేది కంపెనీ అంతర్గత బదిలీదారుల కోసం రూపొందించబడినది. యుఎస్ బ్రాంచ్, అనుబంధ సంస్థ,అఫిలియేట్ సంస్థ లేదా మాతృ సంస్థకు బదిలీ చేయబడుతున్న అంతర్జాతీయ కంపెనీల ఉద్యోగుల కోసం రూపొందించబడింది. ఇది ప్రధానంగా ప్రదర్శకుల కోసం ఉద్దేశించబడనప్ప టికీ, ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న కంపెనీలో నిర్వాహక లేదా ప్రత్యేక జ్ఞాన పాత్రలో భాగమైన సృజనాత్మక వ్యాపార యజమానులు, స్టార్టప్ వ్యవస్థాపకులు,మీడియా కార్యనిర్వాహకులు లేదా సాంకేతిక నాయకులకు ఇది ఒక ఆదర్శవంత మైన పరిష్కారం కావచ్చు. మీరు విదేశాలలో సృజనాత్మక వ్యాపారాన్ని కలిగి ఉంటే లేదా దాని కోసం పనిచేస్తుంటే,అది చలనచిత్ర నిర్మాణం, డిజిటల్ కంటెంట్,యానిమేషన్, ప్రకటనలు, ఫ్యాషన్ లేదా డిజైన్‌లో అయిన యుఎస్ లోకి కార్యకలాపాలను విస్తరించాలని యోచిస్తున్నట్లయితే, ఎల్ -1 వీసా మిమ్మల్ని అలా చేయడానికి అనుమతిస్తుంది. ఇది యుఎస్ లో కొత్త కార్యాలయాన్ని స్థాపించడానికి చట్టబద్ధం గా అక్కడ నివసిస్తూ, పనిచేస్తూ కార్యకలాపాలను నిర్వహించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. మేము ఎలా సహాయం చేస్తాము చాలా మంది దరఖాస్తుదారులు తమ అసాధారణ సామర్థ్యాన్ని లేదా అంతర్జాతీయ గుర్తింపును నిరూపించు కోవడానికి కష్టపడుతున్నారు. అవార్డులు, నిపుణుల లేఖలు మీడియా కవరేజ్ వంటి బలమైన ఆధారాలను సేకరించడం ద్వారా మేము సహాయం చేస్తాము. మరొక సాధారణ సమస్య సరైన యుఎస్ పిటిషనర్‌ను కనుగొనడం.ఏజెంట్, యజమాని లేదా స్పాన్సర్ అయినా. చెల్లుబాటు అయ్యే సమ్మతి సంబంధాన్ని ఏర్పాటు చేయడంలో మేము మీకు మార్గనిర్దేశం చేస్తాము. మీరు ఈవెంట్‌లు లేదా ప్రదర్శనల కోసం కఠినమైన గడువులతో పనిచేస్తుంటే, వేగవంత మైన ఫైలింగ్‌ల ద్వారా మేము మీకు మద్దతు ఇస్తాము మీరు ట్రాక్‌లో ఉండటానికి సహాయం చేస్తాము.సరైన పత్రాలు లేకపోవటం, బలహీనమైన పత్రాలు మీ కేసును దెబ్బతీస్తాయి. కాబట్టి మేము ప్రతిదీ జాగ్రత్తగా నిర్వహించడానికి సమీక్షించడానికి సహాయం చేస్తాము. యూఎస్ సి ఐ ఎస్ సాక్ష్యం కోసం అభ్యర్థన జారీ చేస్తే, మీ పిటిషన్‌ను బలోపేతం చేయడానికి అన్ని సమస్యలను పరిష్కరించడానికి మేము స్పష్టంగా సమర్థవంతంగా స్పందిస్తాము.యుఎస్ సృజనాత్మక పరిశ్రమ అంతులేని అవకాశాలను అందిస్తుంది, కానీ సరైన వీసాను పొందడం మొదటి అతి ముఖ్యమైన దశ, సరైన చట్టపరమైన మద్దతుతో, మీరు యుఎస్‌లో మీ కళాత్మక,అథ్లెటిక్ లేదా ప్రదర్శన వృత్తిని నమ్మకం గా ప్రారంభించవచ్చు. గెహిస్ ఇమ్మిగ్రేషన్ అంతర్జాతీయ లీగల్ సర్వీసెస్ ప్రతి అడుగులోనూ మీ విశ్వసనీయ మార్గదర్శిగా ఉండనివ్వండి.

# జగద్గురువుల జయంతి వేడుకలు..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃతెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంలో శ్రీవాణి మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో జగద్గురువుల జయంతి ఉత్సవాలు త్యాగరాయగానసభలో నిర్వహించారు. వై.శ్రీనివాస్ యాదవ్ నిర్వహణలో ఈ కార్యక్రమాన్నినిర్వహించారు.ఆధ్యాత్మికవేత్తలు-సందుగుల రాఘవాచార్యులు, ఆచార్య డా.పులిగడ్డ హనుమంతరాయశర్మ, డా.నర్రా సుఖేందర్ రెడ్డి డీఆర్‌డీవో శాస్త్రవేత్త వీరబ్రహ్మాన్ని ఈ సందర్భంగా ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో నాగనందిని, ఎన్.సీతారత్నం-సంగీతంతో పాటు బాలల సంప్రదాయ నృత్యాలు అలరించాయి.

## సాహెబ్‌నగర్‌లో వైభవంగా జరిగిన శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి జాతర మహోత్సవం పెద్ద ఎత్తున పాల్గొన్న భక్త జనం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయంలో జరుగుతున్న జాతర మహోత్సవంలో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఏదైనా పూజా కార్యక్రమములు, అన్నదాన కార్యక్రమములు, హోమములు ఏ ఇతర కార్యక్రమాలు చేయదలచిన నిర్వాహకులు 30 రోజుల ముందుగా దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమీషనర్ రంగారెడ్డి జిల్లా వారి అనుమతులు తీసుకొనిన తరువాత ఆలయంలో అట్టి కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వాహక అధికారి మురళీకృష్ణ తెలిపారు.

## తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానంపై రాష్ట్ర సమాలోచన సదస్సు



ముషీరాబాద్ మేజ ర్ న్యూస్ :తెలంగాణ కళాకారుల పట్ల, సమగ్ర సాంస్కృతిక విధానం పైన బిఆర్‌ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యారని రాష్ట్ర సమాలోచన సదస్సు తీవ్రంగా దుయ్యబట్టారు తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం పై రాష్ట్ర సమాలోచన సదస్సు

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భూపతి వెంకటేశ్వర్లు మురళీధర్ దేశ్పాండే అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖ జానపద పరిశోధకులు జయధీర్ తిరుమలరావుబీకాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బెల్లయ్య నాయక్ ప్రముఖ కళల విశ్లేషకులు అంబటి సురేంద్ర రాజు

మాజీ యం ఏల్ ఎ కటకం మృత్యుంజయ ప్రముఖ రచయిత విమల ప్రముఖ దర్శకుడు చంద్రశేఖర్ ప్రముఖ నటుడు నాటక రంగం దంచనాల శ్రీనివాస్ ప్రజానాట్యమండలి కళాకారులు ప్రజా సాంస్కృతిక కేంద్రం కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా సాంస్కృతిక కార్యకర్తలు ఈ సదస్సు లో పాల్గొన్నారు.

# తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆశీస్సులతో విష్ణు విలాసము నాటకం




రవీంద్రభారతి, మేజర్‌న్యూస్: మోహన్ ట్రస్ట్ వారి విష్ణు విలాసం నాటకం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆశీస్సులతో రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో అంగరంగ వైభవంగా జరిగింది. నటీ నటులు డాక్టర్ శ్రీదేవి, గాయత్రి, ఉష, డాక్టర్ ముదిగొండ శివప్రసాద్, హనుమంతరాయ శర్మ, పిఎంకె గాంధీ, భాగవతుల చక్రవర్తి అద్భుతంగా నటించి మెప్పించారు. కూచిపూడి నాట్య హేల నాట్య గురువులు కె. మాధవరావు, సిరి రాజ్‌కుమార్ జనరంజకంగా జరిగింది. ఈ సభా కార్యక్రమానికి తెలంగాణ తొలి సభాపతి ఎస్. మధుసూదనాచారి, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ వేణుగోపాలాచారి, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, టి.రాజాసింగ్, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, తిరుమల కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ నంగనూరి చంద్రశేఖర్, నేషనల్ మీడియా నుంచి టి. జితేందర్‌రావు, సేవారత్న కోలేటి దామోదర్, సీలివెల్ కార్పొరేషన్ అధిపతి బండారు సుబ్బారావు, సామాజిక వేత్త కొండూరి హరినారాయణరెడ్డి, అమెరికా నుండి డా. కేతరాజు పూర్ణిమ కామేశ్వర్‌రావు, నలంద గ్రూప్ ఆఫ్ స్కూల్ నుండి ఆర్. శ్రీనివాస్ యాదవ్, బిజెపి నాయకులు వంశీకృష్ణ, వ్యాపారవేత్త శంకర్, జ్యోతిష్యవేత్త డా. మహేశ్‌చంద్రభరద్వాజ్, సంగీతరత్న, ఆధ్యాత్మిక వేత్త కోట శివకామేశ్వర్‌రావు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమ సమన్వయ విజయ రథసారథులు పి. శారద, పివిఎల్ మాధవరావు, పి. ఉమాకిరణ్, సుబ్బరాజు, శేషుకుమారి, డా. కె. ధర్మారావు, పోలిశెట్టి రామ్మోహన్‌రావు, విశ్వనాథ కళ్యాణి, ప్రతిభ, కీర్తి, మద్దిపట్ల విశ్వనాథ్, కిరణ్మయి, లావణ్య, డా. శంఖం నగేశ్, జి.సత్యనారాయణశర్మ, డా. చింది బద్రీనాథ్, ధనలక్ష్మి, ఇంద్రగంటి మురళి, అనిత, వేమారెడ్డి, పోలా శ్రీనివాస్, ఎం. రవియాదవ్‌లు సమన్వయంతో నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని మాతృదేవోభవ సత్సంగ్ కె.బి. శ్రీధర్, మోహన్ ట్రస్ట్ అధ్యక్షులు పిఎంకె గాంధీలు అద్భుతంగా నడిపించి రంజింపజేశారు.

# రవీంద్రభారతిలో అజరామం చారిత్రక పద్య నాటకం, అనంత ద్వితీయ వార్షికోత్సవం

రవీంద్రభారతి, మేజర్‌న్యూస్: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక సంయుక్త సమర్పణలో శుక్రవారం మధ్యాహ్నం రవీంద్రభారతిలో అజరామం చారిత్రక పద్య నాటకం, అనంత ద్వితీయ వార్షికోత్సవం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ గోరటి వె ఒకన్న పాల్గొన్నారు. ఈ సభకు అనంత అధ్యక్షులు బొబ్లాద్ రాఘవేంద్రాచార్యులు అధ్యక్షత వహించారు. గౌరవ అతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు నామాచారి, ప్రత్యేక అతిథులుగా ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక మార్గదర్శులు ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వాచార్యులు డాక్టర్ ఎం. బాగయ్య, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ హాజరయ్యారు. ఆత్మీయ అతిథులుగా అనంత గౌరవాధ్యక్షులు బి.పి. నర్సింహులు గుప్తా, అనంత సలహా సభ్యులు డాక్టర్ ఈటల సమ్మన్న, పట్టాల అశోక్, తుల్జారాం సింగ్ ఠాకూర్‌లు హాజరై ప్రసంగించారు. ఈకార్యక్రమాన్ని అనంత వ్యవస్థాపకులు దోరవేటి, అనంత ప్రధాన కార్యదర్శి తలారి ఆశీర్వాదం, అనంత వేదిక కార్యవర్గ సభ్యులు కె. నాగేంద్ర బిటిపి, దచేన ఐపిసి, దశరథం ఐపిసి, శ్రీనివాస్, విహార్ ముందుండి ఈకార్యక్రమాన్ని అద్భుతంగా నడిపించారు.



# పరిశుభ్రతతోనే డెంగ్యూను అరికట్టవచ్చు




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ర్యాలీని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. డెంగ్యూపై ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించడం తప్పనిసరి అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ కిట్లు అందుబాటులో ఉంచామని ఎలిజా పరీక్ష ద్వారా డెంగ్యూని పూర్తిగా నిర్ధారించేందుకు సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏంటమోలజీ ఎస్సీ వెంకటమనికరణ్, ఎఈ తనూజ, సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి,



రవి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఏంటమోలజీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




దుండిగల్ మేజర్ న్యూస్: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవుడు కృాఎషి చేస్తానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

## బి.ఆర్.ఎస్ యువజన అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిరుపేదల వైద్య సహాయానికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ధైర్యాన్నిస్తుందని, ముఖ్యమంత్రి సహా య నిధి పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిదని బి.ఆర్.ఎస్ యువజన అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో 15 డివిజన్ రోడ్ నెంబర్ 14లో నివాసం ఉంటున్న బోరంచ ఆనంద్ అనారోగ్యం గురికావడంతో ఎన్.ఎం.సి, బి.ఆర్.ఎస్ యువజన అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ ని సంప్రదించగా వారు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ దృాఎష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే తక్షణమే స్పందించి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమ్మితం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 3,00,000 మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ఎన్.ఎం.సి, బి.ఆర్.ఎస్ యువజన అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, చెన్న కేశవ్ (టీ.ఆరె.ఎస్.వి.) లబ్ధిదారుల నివాసనికి వెళ్లి వారి కుటుంబానికి అందజేసారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సిపిఐ కాప్రా మండలం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా మండలం సిపిఐ పార్టీ 2వ మహా సభ సందర్భంగా శుక్రవారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ పార్టీ కాప్రా మండలం కార్యదర్శిగా దర్శనం యాద గిరి, సహాయ కార్యదర్శులు గా జీ.లక్ష్మీనారాయణ,మోతే రాజేశ్వరిలు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి డీజీ సాయిల్ గౌడ్, సహాయ కార్యదర్శిలు, దామో దర్ రెడ్డి, ఉమా మహేష్,నియోజకవర్గం సెక్రటరీ, మాజీ ఎంపిటిసి జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ, ఎస్ శంకర్ రావు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నర్సింహాలు, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప, సత్యం,కురుమయ్య. మండల మహిళా అధ్యక్షురాలు జయమ్మ, లక్ష్మణ్,ఏఐటీయూసీ అంబాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ప్రజల్లో అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్) పట్ల అవగాహన

## డాక్టర్ రవి కాంత్ అట్లూరి, కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్, అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు ముఖ్య ఉద్దేశం ప్రజల్లో అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్) పట్ల అవగాహన కలిగించడం. అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్) నిశ్శబ్దంగా దాడి చేస్తుంది. చాపకింద నీరులా విస్తరిస్తుంది. సునామీలా ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ప్రళయమై జీవితాన్ని కబళిస్తుంది. మారుతున్న జీవన శైలి,అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ,నామమాత్రమైన శారీరక శ్రమ,వ్యక్తిగత జీవితాల్లో ని ఒత్తిళ్లు ..ఇలా రకరకాల కారణాల వల్ల ఈ మధ్య కాలంలో రక్తపోటు బాధితుల సంఖ్య పెరిగిపోతున్నది. ప్రతి వంద మందిలో నలభై ఐదు మందికి రక్తపోటు ఉందంటేనే సమస్య తీవ్రత అర్థం అవుతుంది.రక్తపోటు అధికంగా ఉన్నా, అత్యల్పంగా ఉన్నా ప్రమాదమే అంటారు నిపుణులు. రక్తపోటు అనేది ప్రతి మనిషిలోనూ ఉంటుంది. కానీ, ఉండాల్సిన దానికంటే అధికంగా ఉంటేనే దాన్ని అధిక రక్తపోటు లేదా హైపర్‌టెన్షన్ అంటారు.ఉండాల్సిన దాని కంటే తక్కువగా ఉంటే ..దాన్ని హైపోటెన్షన్ లేదా లోబీపీ అని వ్యవహరి స్తారు.మన గుండె ఎంత కష్టపడి పనిచేస్తుందన్నది రక్తపోటు సూచిస్తుంది. రక్తనాళాల్లో రక్తం అలలను తలపించేలా ఉరకలు వేస్తూ ప్రవహించడం వల్ల రక్తనాళాల గోడలపై ఒత్తిడి పెరుగుతుంది.

ఈ ఒత్తిడి గుండెకు దగ్గరగా ఉన్నప్పుడు అధికం అవుతూ,దూరం వెళ్తున్నకొద్దీ తగ్గుతూ కేశనాళికల దగ్గర నెమ్మది అవుతూ సిరలకు చేరుకుంటుంది. సిరల ద్వారా మరింత నెమ్మదిగా కండరాల సాయంతో మళ్లీ గుండెకు చేరుతుంది. ఒక్కో సందర్భంలో ఒక్కో రకమైన పీడనం ఉండటం వల్ల శరీరమంతటా రక్తపోటు ఒకేలా ఉండదు. రక్తపీడనం కూడా శరీరమంతా ఒకేలా ఉండదు కాబట్టి, సాధారణంగా జబ్బ భాగాన్ని ప్రామాణికం గా తీసుకొని రక్తపోటును కొలుస్తారు. రక్త పోటులో స్థిరత్వం ఉండదు, తరచూ మారుతూ ఉంటుంది. మానసిక ఒత్తిడి, పరిసరాలు ప్రభావితం చేస్తూ ఉంటాయి.కొంత మందికి వైద్యులను చూసినా, వైద్య పరికరాలను చూసినా గుండె దడ మొదలైపోయి, రక్తపోటు హఠాత్తుగా పెరిగిపోతుంది హైపర్‌టెన్షన్ రెండు రకాలు, ఒకటి ..ఎసెన్షియల్ హైపర్ టెన్షన్. ఈ రకమైన హైపర్ టెన్షన్‌కు కచ్చితమైన కారణాలు ఉండవు.

రెండు.. సెకండరీ హైపర్‌టెన్షన్. వివిధ కారణాల వల్ల ఈ సమస్య వస్తుంది. అంటే కారణాలు లేకుండా వచ్చేదాన్ని ఎసెన్షియల్ హైపర్‌టెన్షన్ గాను, వివిధ కారణాలతో వచ్చే అధిక రక్తపోటును సెకండరీ హైపర్‌టెన్షన్‌గా పిలుస్తారు.

ప్రధాన కారణాలు: కుటుంబ నేపథ్యం,

ఊబకాయం, అధికంగా ఉప్పు తీసుకోవడం, అధిక బరువు, మద్యపానం,ధూమపానం

మానసిక ఒత్తిడి, లక్షణాలు: తలనొప్పి, కళ్లు తిరగడం,

మెడనొప్పి త్వరగా అలసిపోవడం,అనర్థాలు : బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ స్ట్రోక్, కిడ్నీల వైఫల్యం, కంటి చూపు దెబ్బతినడం, కాబట్టి, హైపర్‌టెన్షన్‌ను సకాలంలో నియంత్రించక పోతే ప్రాణహానీ తప్పదు అధిక రక్తపోటుకు జాగ్రత్తలు : నిత్యం రక్తపోటు పరీక్షించుకోండి: కనీసం నెలకొకసారి బీపీ పరీక్ష చేయించుకోండి. బీపీ నియంత్రణలో ఉందా లేదా తెలుసుకోండి.

తక్కువ ఉప్పు %-% ఎక్కువ ఆరోగ్యం: రోజూ ఆహారంలో ఉప్పు పరిమితంగా మాత్రమే వాడండి. (రోజుకు 5 గ్రాములు కన్నా తక్కువగా)

ఆహారంలో జాగ్రత్తలు తీసుకోండి: ఫలాలు, కూరగాయలు, తక్కువ కొవ్వు ఉన్న ఆహారం తీసుకోండి. జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ నివారించండి.. నిత్యం వ్యాయామం చేయండి రోజుకు కనీసం 30 నిమిషాలు యోగా, ప్రాణాయామం చేయండి.పొగతాగడం మానేయండి ధూమపానం రక్తనాళాలను బిగించుతుంది.బీపీపై తీవ్ర ప్రభావం చూపుతుంది.మద్యం తగ్గించండి లేదా మానేయండి: మద్యం అధికంగా తీసుకుంటే రక్తపోటు పెరిగే అవకాశం ఉంటుంది.మనసుకు రిలాక్స్ ఇవ్వండి: ధ్యానం,యోగా, సంగీతం వంటివి మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి.బరువును నియంత్రించండి : అధిక బరువు, ఊబకాయం ఉన్నవారు బీపీకి ఎక్కువగా గురవుతారు.హెల్తీ బాడీ మాస్ ఇండెక్స్ ఉంచండి. వైద్యుల సూచనల మేరకు మందులు తీసుకోండి: డాక్టర్ సూచించిన బీపీ మందులను నిర్లక్ష్యం చేయకండి. తప్పుడు సమయానికి తీసుకోవడం, మానేయడం ప్రమాదకరం. నిద్ర తగినంతగా తీసుకోండి: రోజుకు కనీసం 7%-%8 గంటల నిద్ర అవసరం.

# ఎక్సలెన్స్ ఇన్ యాంటీ-నార్కోటిక్స్ అవార్డును అందుకున్న నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: హైదరాబాద్ నార్కొటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఎక్సలెన్స్ ఇన్ యాంటీ- నార్కొటిక్స్ అవార్డును అందుకున్నారు. మే,13వ తేదినుంచి, మే16వ తేదివరకు నిర్వహించిన "వరల్డ్ పోలీస్ సమ్మిట్"-2025లో ఎక్సలెన్స్ ఇన్ యాంటీ- నార్కొటిక్స్ అవార్డులో మొదటి స్థానం పొందింది. హైదరాబాద్ నగరంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా,వినియోగాన్ని అరికట్టడానికి తీసుకున్న చురుకైన చర్యలు,హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని విద్యార్థులు,సాధారణ సమాజంలో మాదక ద్రవ్యాల నియంత్రణకోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు ,గత మూడు సంవత్సరాల్లో ఈ విషయంలో ఎంతో గణనీయతను సాధించి,అంతర్జాతీయ గుర్తింపు లభించింది. దుబాయ్‌లోని దుబాయ్ పోలీస్ ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పాల్గొని ఎక్సలెన్స్ ఇన్ యాంటీ-నార్కొటిక్స్ అవార్డును అందుకున్నారు. ఈ సమ్మిట్‌లో 138 దేశాలనుంచి ప్రముఖ పోలీసు అధికారులు పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ ఖండాల నుంచి అత్యంత సమర్థవంతమైన పోలీసు దళాలతో పోటీపడి హైదరాబాద్ నగర పోలీసుల హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు. ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్ అవార్డును అందుకున్నందుకు తనకు ఎంతో ఆనందం కలిగిందని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును సాధించడంలో తన పోలీసుప బృందం సభ్యుల కృషి,అంకితభావాన్ని గుర్తిస్తూ ,ప్రతి ఒక్కరికి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విజయం తెలంగాణ పోలీసులకు మాత్రమే కాకుండా యావత్తు భారతదేశ




పోలీసులకు కూడ ఎంతో గర్వకారణమని,మాదక ద్రవ్యాలను నియంత్రించడంలో హెచ్-ఎన్.ఈ.డబ్ల్యు. అనుసరించిన వినూత్న పని పద్ధతులు,సమగ్ర విధానానికి తగిన గుర్తింపును తీసుకువచ్చిందన్నారు. 12 దేశాలకు చెందిన వివిధ చట్టం అమలు,సంస్థలనుంచి 12 మంది పోలీసు అధికారులు,అవిష్కర్తలకు చట్ట అమలులోని వివిధ విభాగాల్లో మొదటి బహుమతి లభించిందన్నారు. అవార్డుల ప్రధానోత్సవానికి ముందు జరిగిన ప్యానెల్ చర్చల్లో, సి.వి. ఆనంద్ భారతదేశంలో ఎదుర్కొంటున్న మాదక ద్రవ్యాల సమస్యల గురించి,కొవిడ్ తర్వాత, మాదక ద్రవ్యాలు దేశంలోకి ప్రవేశించే వివిధ మార్గాలు, వివిధ ముఠాలు,పెడ్లర్లను పట్టుకోవడం,మాదకద్రవ్యాల వ్యతిరేక కమిటీ,అవగాహన ప్రచారాలద్వారా విద్యా సంస్థలను పర్యవేక్షించే ప్రయత్నాలు,పునరావాస చర్యలు మొదలైన వాటి గురించి ప్రసంగించారు.

### ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలి : డాక్టర్ మంజుల

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే16) ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని వైద్య అధికారిని మంజులా దేవి సూచించారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవంను పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలోని ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల నివారణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆమె చెప్పారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించాలని ప్రజలకు సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకొని జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆమె చెప్పారు. కార్యక్రమంలో. వైద్యులు రచన సింగ్, నాగేశ్వరి, సూపర్వైజర్ లు జి. విజయ్ కుమార్, ఏసు మని, హెప్సిబా , దేవేందర్, నర్సింగ్ సిబ్బంది ఇందిర,సీత, మాధవి ,శ్రీను ,ఆశ కార్యకర్తలు మరియు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్(మే 16):17వ తేదీ శనివారం వేసవి యాక్షన్ ప్లాన్ లో భాగంగా మైంటెనెన్స్ వర్క్ నిర్వహిస్తున్న నేపథ్యంలో లెనిన్ నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని ఏ ఈ రవికుమార్ ఆపరేషన్ ఒక ప్రకటనలో తెలిపారు. కె.వి 11జనప్రియ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ, అయోధ్య నగర్ ( పాత కొత్త ), జనప్రియ మహానగర్ ఆల్ బ్లాక్స్ లో విద్యుత్తు ఉండదని బడంగ్ పేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు హుడా కాలనీ, లెనిన్ నగర్ డబుల్ బెడ్రూమ్స్, రైతు బజార్, గండ రెడ్డి కాలనీ, భీష్మ నగర్, సాయి నగర్ గోకుల్ నివాస్‌లలో విద్యుత్ సరఫరా ఉండదని 11 కేవీ సీ ఎం ఆర్ ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి ఎస్ ఎస్ రెడ్డి కాలనీ, వైయస్సార్ నగర్,రాజీవ్ గృహకల్ప,ఎంక్లేవ్ లలో ప్రభావం చెందే కాలనీలు తిరుమల సహకరించాలని ఏ ఈ లు కోరారు.

# దోమలను నిర్మూలిద్దాం-డెంగ్యూ వ్యాధిని అరికడదాం : డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ :జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం డి.ఎం.హెచ్.ఓ. ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై,వాటి నిర్మూలనకు తీసుకోవల్సిన చర్యలు,జాగ్రత్తలు వివరిస్తూ,ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురికి కాలువలల్లో చెత్త చెదారం తొలగించి,మురుగునీరు పారే విధంగా చూడాలని, పనికిరాని సీసాలు,డబ్బాలు రబ్బరు టైర్లు,వాటర్ కూలర్స్ మరే ఇతర పాత్రలైనా సరే నిలువ లేకుండా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని,ప్రతి సంవత్సరం మే,16వ తేదిన జాతీయ డెంగ్యూ దినంగా పాటిస్తూ,దోమల ద్వారా వచ్చే డెంగ్యూపై ప్రజలకు తగిన అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో డెంగ్యూ వ్యాధిగ్రస్తుల బాధితుల సంఖ్యను గణనీయంగా తగ్గించిందని,దీనికి కారణం మే నెలనుంచి ప్రత్యేక ప్రణాళికతో ముందు జాగ్రత్త చర్యలు,ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడంవల్ల జరిగిందన్నారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,విద్యార్థులచే ర్యాలీని పురవీధులగుండా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మలేరియా అధికారి డా. లక్ష్మణ్ సింగ్,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రీధర్,ఇన్‌ఛార్జీ మలేరియా అధికారి డా. శ్రీకళ, ఏ.డి. విజయ్‌కుమార్,జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు,,డిప్యూటీ అధికారి ఏ. ఆంజయ్యగౌడ్,మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్స్,సిబ్బంది, కార్యాలయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

### 18న జీవజలం చలం సాహితీ సదస్సు -డా.నాళేశ్వరం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్: చలం భావన క న్వీనర్ డా.నాళేశ్వరం శంకరం ఆధ్వర్యంలో ప్రతియేడు నిర్వహించినట్లే నేడు జీవజలం చలం సాహిత్యసదస్సును నిర్వహిస్తున్నారు. చలం సాహిత్యం ,స్మారకోపన్యాస సభ నిర్వహిస్తున్నారు. చలం స్త్రీ, ప్రేమలేఖలు గ్రంథాలపై -కేవన్ మల్లీశ్వరి, నెల్లుట్ల రమాదేవి ప్రసంగిస్తారు. మామిడి హరికృష్ణ ఆప్తవాక్యం పలుకుతారు. చలం స్త్రీ, ప్రేమలేఖలలోని కొన్ని ముఖ్యభాగాల పఠనం ఉంటుంది. డా. సలీమా,డా.లక్ష్మీఅనిరెడ్డి, డా.దాసోజుపద్మావ తి,,డా.శ్రీభాష్యం అనురాధ నస్రీన్ ఖాన్ -చదవి విన్పిస్తారు. ఈనెల 18 ఆదివారం సా.6గం.లకు రవీంద్రభారతిలో ఈ సభకు సాహితీప్రియులు పెద్దసంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని డా.నాళేశ్వరం ఓ పత్రికాప్రకటనలో కోరారు.

# డెంగ్యూ దినోత్సవ అవగాహన ర్యాలీ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం కార్పొరేటర్ గడ్డం మహలక్ష్మి రామన్ గౌడ్ , వైద్య, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి డివిజన్ లోని నజీర్ బాగ్, శంషీర్బాగ్ మరియు రామారావు బస్తీల్లో అవగాహన కల్పించారు. డెంగ్యూ జబ్బు కాదని దోమకాటు ద్వారా వచ్చే జ్వరం అని తెలిపారు. పరిశుభ్రత పాటిస్తూ దోమలను నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ నరేందర్ రెడ్డి , వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏలో మహిళా ఉద్యోగుల కోసం ఉచిత రొమ్ము క్యాన్సర్ అవగాహన స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు

## మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్




హైదరాబాద్ మెజార్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) తన మహిళా ఉద్యోగుల కోసం మే 15 నుండి 17, 2025 వరకు అమీర్పేట్లోని స్వర్ణ జయంతి కాంప్లెక్స్లోని హెచ్ఎండీఏ కార్యాలయంలో మూడు రోజుల రొమ్ము క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ శిబిరాన్ని విజయవంతంగా ప్రారంభించింది. కిమ్స్ హాస్పిటల్ వారితో కలిసి నిర్వహిస్తున్న ఈ ముఖ్యమైన కార్యక్రమం, సంస్థలోని మహిళా ఉద్యోగులలో రొమ్ము క్యాన్సర్ను ముందుగా గుర్తించడం మరియు దానిపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. 45 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయసువున్న మహిళలకు క్లినికల్ స్క్రీనింగ్లను కిమ్స్ హాస్పిటల్స్లోని కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ స్నేహ నిర్వహిస్తున్నారు. ఈ స్క్రీనింగ్లలో హెచ్ఎండీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూర్తిగా అమర్చిన పోర్టబుల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ఎక్స్ప్రెస్ ద్వారా ఉచిత మామోగ్రామ్ ఇమేజింగ్ కూడా ఉంది. అంతేకాకుండా, కిమ్స్ హాస్పిటల్స్ నుండి వచ్చిన వైద్యుల బృందం 45 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న మహిళలకు వ్యక్తిగత సంప్రదింపులు మరియు అవగాహన సెషన్లను నిర్వహిస్తోంది. ఈ సెషన్లు ప్రారంభ సంకేతాలు, నివారణ చర్యలు మరియు సరైన రొమ్ము ఆరోగ్యం కోసం ముఖ్యమైన జీవనశైలి సిఫార్సుల గురించి వారికి అవగాహన కల్పిస్తాయి. ఈ వైద్య శిబిరాన్ని మెట్రోపాలిటన్ కమిషనర్, సర్ఫరాజ్ హమ్మద్ ప్రారంభించారు. ఆయన ఆరోగ్య సంరక్షణ నిపుణులు మరియు పాల్గొన్న హెచ్ఎండీఏ ఉద్యోగులతో కూడా మాట్లాడారు. ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందించడానికి వారు చూపుతున్న నిబద్ధతను మరియు వారి అంకితభావాన్ని ఆయన ప్రశంసించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. మొదటి రోజు 80 మందికి పైగా మహిళలు మరియు రెండో రోజు 120 మంది మహిళలు వైద్య సేవలను పొందారు. ఆరోగ్యకరమైన మరియు సహాయక కార్యస్థలం వాతావరణాన్ని పెంపొందించడానికి హెచ్ఎండీఏ తన తిరుగులేని నిబద్ధతను తెలియజేస్తోంది. ఈ రొమ్ము క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ శిబిరం ఉద్యోగుల ఆరోగ్యం శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చి కార్యక్రమం అన్నారు దాని విలువైన ఉద్యోగుల ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే దాని నిరంతర ప్రయత్నాలకు నిదర్శనం.

## ఉద్యోగాల పేరిట మోసాలు: ప్యూరోపాల్ ఐటీ సోలుషన్స్ బాధితులకు న్యాయం చేయాలని ఆప్ నేతలు డిమాండ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను మోసం చేస్తున్న ఫేక్ ఐటీ కంపెనీలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. సుమారు 200 మంది యువతులను స్కిల్ హబ్ కన్సల్టెన్సీ ద్వారా ప్యూరోపాల్ క్రియేషన్స్ ఐటీ సోలుషన్స్ అనే కంపెనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి, ఒక్కొక్కరి నుండి లాప్టాప్, సెక్యూరిటీ డిపాజిట్ పేరిట రూ.2 లక్షల వరకు వసూలు చేసి మోసం చేసిన సంఘటనపై ఆప్ నేతలు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆప్ పార్టీ నేత లు విజయ్ ముల్లంగి , నర్సింగ్ యమునా గౌడ్ , సుధా రాణి లు మాట్లాడుతూ, హైదరాబాద్లో ఐటీ ఉద్యోగాల పేరిట కొన్ని నకిలీ సంస్థలు అమాయక నిరుద్యోగులను మోసం చేస్తున్నాయనీ ఆరోపించారు. స్కిల్ హబ్ అనే సంస్థ ద్వారా ఉద్యోగాలు వచ్చేలా చేస్తామని నమ్మబలికి, వారు ఉద్యోగంలో చేరిన రెండు నెలల తర్వాత జీతాలు ఇవ్వకుండా ప్యూరోపాల్ కంపెనీ బోర్డ్ తిప్పేసిందనీ అన్నారు. దాంతో దాదాపు 200 మంది యువతులు రోడ్డున పడ్డారు, అని పేర్కొన్నారు. ప్యూరోపాల్




కంపెనీపై గుచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆప్ ప్రకటించింది. మోసపోయిన నిరుద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వమే ముందుకు రావాలని వారు డిమాండ్ చేశారు. బాధితుల డబ్బులు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల పేరుతో నిత్యం మోసాలు జరుగుతున్నాయి. నిరుద్యోగుల ఆశలను అవకాశంగా మార్చుకుని కొందరు దోచుకుంటున్నారు. ఇలాంటి సంస్థలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి, అని ఆప్ నేతలు హితవు పలికారు. నగర వ్యాప్తంగా ఉన్న ఇలాంటి ఫేక్ ఐటీ కంపెనీల పై పోలీసులు అకస్మిక దాడులు చేసి, మోస పూరిత సంస్థల ఆట కట్టించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆప్ నేతలు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు సుధారాణి, రమ్య గౌడ్, అజీజ్ బైగ్, మహమ్మద్ షాబాజ్, ఖాన్, ఎస్.ఎన్. రెడ్డి, సోహైల్, ఎహసాన్ తదితరులు పాల్గొన్నారు.

## ముష్టిపల్లిలో బిసి సేన మహిళా అధ్యక్షురాలుగా శాంకరీ గారి నర్సమ్మ ఏకగ్రీవ ఎన్నిక

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:17): మండల పరిధిలోని ముష్టి పల్లి లో శుక్రవారం నాడు బి సి సేన మహిళా కమిటీ సభ్యుల ఎన్నిక జరిగిందని మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా షాద్ నగర్ నియోజక వర్గ బి సి సేన మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి టౌన్ అధ్యక్షురాలు కాటం వరలక్ష్మి గౌడ్ లు పాల్గొన్నారు. బాస వరలక్ష్మి మాట్లాడుతూ చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల లో రోజు రోజు కు ఓ ప్రబంజ నములా బి సి మహిళల లొ ఎంతొ చైతన్యము వచ్చిందని ఆమె తెలిపారు. ఈ గ్రామములో నూతన కమిటీ సభ్యులు గా ఉపాధ్యక్షురాలు కన్నా అరుణ, ప్రధానకార్యదర్శి గా పుష్పమ్మ. కార్యదర్శిగా లచ్చన్న గారి సత్యమ్మ, ఎస్. చెన్నమ్మ లను ఏక గ్రీవంగా ఎన్నికున్నట్లు పృట జయ శ్రీకాంత్ తెలిపారు. ఈ రోజు అందరికీ నియామక పత్రాలు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. కాట ము భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలలో బాగా చైతన్యము పెరగాలని , మహిళలూ అందరూ ధైర్యముతో ముందుకు అడుగు వేయాలని ఆమె కోరారు. మన బి సి లు అందరూ ఐకమత్యంతో కలసి రవా లని ఆమె కోరారు. మహిళలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో రాణించాల నే బి సి సేన ప్రధాన



ఉద్దేశమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్న బాలరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ ఫలితాల్లో ప్రీమియా విద్యార్థుల కీర్తి కిరీటం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేంద్ర విద్యా మండలి ( సీబీఎస్ఈ ) నిర్వహించిన 10వ మరియు 12వ తరగతుల వార్షిక పరీక్షల్లో ప్రీమియా అకాడమీ నూటికి నూరు శాతం ఉత్తీర్ణతను సాధించి విద్యారంగంలో మరొక మైలురాయిని చేరుకుంది. పాఠశాల విద్యా విధానం, అధ్యాపక బృందం యొక్క అంకితభావం, విద్యార్థుల పట్టుదల ఈ విజయానికి దోహదపడినవని ప్రిన్సిపల్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో గరిష్ఠంగా తొంభై ఏడున్నర శాతం మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 26 మంది విశిష్ట శ్రేణిలో, ఏడుగురు తొంభై శాతం పైగా మార్కులతో రాణించారు. అంశాల వారీగా ఉత్తీర్ణత శాతం ఇలా ఉంది: తెలుగు %-% తొంభై ఆరు శాతం, ఆంగ్లం %-% తొంభై ఆరు శాతం, హిందీ %-% తొంభై ఎనిమిది శాతం, గణితం %-% తొంభై తొమ్మిది శాతం, విజ్ఞానశాస్త్రం %-% తొంభై నాలుగు శాతం, సాంఘిక శాస్త్రం %-% తొంభై ఏడూ శాతం, కృత్రిమ మేధస్సు %-% తొంభై తొమ్మిది శాతం. అలాగే 12వ తరగతి విద్యార్థులు సైతం నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో పాఠశాల ప్రతిష్ఠను పెంచారు. ముఖ్యంగా వ్యాపార అధ్యయనాలు, శారీరక విద్య, మాస్ మీడియా, మనస్తత్వ శాస్త్రం, వ్యవస్థాపకత వంటి రంగాల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. విషయాల వారీగా శాతం ఇలా ఉంది: అకౌంటెన్సీ %-% తొంభై శాతం, అర్థశాస్త్రం %-% తొంభై శాతం, వ్యాపార అధ్యయనాలు %-% తొంభై రెండు శాతం, శారీరక విద్య %-% తొంభై మూడు శాతం, భౌతిక శాస్త్రం, ఆంగ్ల కోర్ %-% తొంభై నాలుగు శాతం, గణితం %-% తొంభై ఆరు శాతం, మాస్ మీడియా, మనస్తత్వ శాస్త్రం %-% తొంభై ఏడూ శాతం, వ్యవస్థాపకత %-% తొంభై ఎనిమిది శాతం. ఈ సందర్భంగా ప్రీమియా అకాడమీ వ్యవస్థాపకురాలు మరియు మేనేజింగ్ డైరెక్టర్ సింధూరి రెడ్డి మాట్లాడుతూ, “విద్యార్థుల శ్రమ, తల్లిదండ్రుల మద్దతు, అధ్యాపకుల అంకితభావం ఈ విజయానికి మూలాధారాలు. ఇది కేవలం మార్కుల విజయం మాత్రమే కాదు, మా విద్యా విధానానికి నిదర్శనం” అని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ తృప్తి రావు మాట్లాడుతూ, “మా విద్యార్థుల ప్రతిభ పట్ల మేము గర్విస్తున్నాము. ప్రీమియాలో విద్యార్థులు ఉపకార వేతన పరీక్షల ద్వారా మరింత అవకాశాలను పొందవచ్చు. మే 17, 24, 31 తేదీల్లో 11వ తరగతిలో ప్రవేశించదలచిన విద్యార్థుల కొరకు ఈ పరీక్షలు నిర్వహించబడతాయి. ఎంపీసీ, బైపిసి గ్రూపులకే ఈ పరీక్ష వర్తిస్తుంది” అని తెలిపారు. హెడ్ మిస్ట్రెస్ సునీత సరిపల్లి మాట్లాడుతూ, “ఈ ఫలితాలు ప్రీమియా అకాడమీ విద్యా ప్రమాణాలకు సాక్ష్యం. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసే దిశగా మేము ముందడుగు వేస్తున్నాం” అని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ఫలితాలపై సంతోషం వ్యక్తం చేస్తూ, పాఠశాల నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపారు.

## పది తప్పిన విద్యార్థులకు ప్రత్యేక బోధన




కందుకూరు, మేజర్ న్యూస్ (మే 16): 2025 విద్యా సంవత్సరలో పదవ తరగతి ఫెయిల్ అయినా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహి స్తున్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేదునూరులో తెలుగు, ఇంగ్లీష్,లెక్కలు, సైన్స్, సోషల్, ఉపాధ్యా యులు పాఠశాల సెలవు దినాలను లెక్క చేయకుండా, విద్యార్థుల విద్య అవకాశాలు నష్ట పోకూడదనే భావనతో జూన్ లో జరిగే, సప్లమెంటరీ పరీక్షల కోసం, 1,2 సబ్జెక్టులు తప్పిన వారికోసం ప్రత్యేక బోధన తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని, విద్యార్థులు ఉపాధ్యాయుల బోధన సేవలని సద్వినియోగం కోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస శర్మకోరారు. తెలుగు ఉపాధ్యాయు లు, ఎం, డి బషీర్, సైన్స్ ఉపాధ్యాయులు విజయమోహనరెడ్డి, సురేష్, శాంతి కుమారి, కౌసల్య, శ్రీవాణి పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన ప్రభుత్వం

- రాణి రుద్రమ ధీరత్వం, సమ్మక్క సారలమ్మ పోరాట పటిమ తెలంగాణ మహిళల సొంతం
- విదేశీ సుందరీమణుల కాళ్లను తెలంగాణ ఆడబిడ్డలతో కడిగించడాన్ని ఖండిస్తున్నాం
- మన ఆడబిడ్డలను, దళిత, గిరిజన మహిళలను బానిసలుగా చూస్తారా?
- సంప్రదాయాలను గౌరవించాలి తప్ప అవమానించడం సరికాదు
- రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారు
- రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్రపంచ అందగత్తెల పోటీ పేరుతో తెలంగాణ మహిళలతో విదేశీ మహిళల కాళ్లు కడిగించడం కాంగ్రెస్ ప్రభుత్వ బానిసత్వానికి, మహిళల పై ద్వేష భావానికి నిదర్శనం అని రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి అన్నారు. అందాల పోటీల్లో భాగంగా రామప్ప దేవాలయ సందర్శనకు వచ్చిన సుందరీమణుల కాళ్లను తెలంగాణ ఆడపడుచుల చేత కడిగించి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. ఇది తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం మీద దాడే. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మాభిమానాన్ని అందాల పోటీకి వచ్చిన సుందరీమణుల పాదాల దగ్గర పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దళిత, గిరిజన మహిళల పట్ల రాష్ట్ర ప్రభుత్వ తీరు మరింత అవమానకరం. ఈ చర్యకు రాష్ట్ర ప్రభుత్వం ఈ దారుణ ఘటనకు తక్షణ క్షమాపణ చెప్పాలి. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులపై, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.తెలంగాణ గర్వించే సమ్మక్క సారలక్క పుట్టిన ప్రాంతంలో ఇలాంటి అవమానం జరగడం బాధాకరం. ప్రతి ఒక్కరి గౌరవం తప్పనిసరి. అందాల పోటీలకు వచ్చిన విదేశీ సుందరీమణుల గౌరవం కూడా చాలా ముఖ్యమే, కాని మన సొంత ఆడపడుచుల గౌరవం తగ్గకుండా చూసుకోవాలి. మహిళల ఆత్మగౌరవం పరిరక్షణకే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా ఉండాలి. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, మన సంస్కృతిని, మహిళల గౌరవాన్ని కాపాడటం ప్రభుత్వం బాధ్యత అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అవమానిస్తే భవిష్యత్తులో మహిళా శక్తి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతుందని ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి హెచ్చరించారు.

## సీపీఐ కాప్రా మండల కార్యదర్శిగా దర్శనం యాదగిరి



జవహర్ నగర్, మేజర్న్యూస్ః సీపీఐ కాప్ర మండల కార్యదర్శిగా దర్శనం యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని దళిత భవనంలో రెండు రోజులుగా సమావేశం నిర్వహించారు. 2వ మహసభ సందర్భంగా జిల్లా నాయకుల సమక్షంలో మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా లక్ష్మినారయణ, మోతే రాజేశ్వరిలతో పాటు 21 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డిజి సాయిలు గౌడ్, సహాయ కార్యదర్శులు దామోదర్రెడ్డి, ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ తోటపల్లి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు దశరథ, శంకర్రావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నర్సింహులు, స్వరూప, సత్యం, కురుమయ్య, జయమ్మ, లక్ష్మన్, ఎల్లయ్య, తదితరులు పాల్గోన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం

### పేదలకు సంక్షేమ పథకాలు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### పోతుల వినోద్ యాదవ్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు తప్పకుండా ఇస్తామని ఆ పార్టీ మౌలాలి 138 డివిజన్ అధ్యక్షుడుపోతుల వినోద్ యాదవ్ అన్నారు. గతంలో రేషన్ కార్డులు రద్దు చేసి, పది సంవత్సరాల బీఆర్ఎస్ .10 ఏళ్ళు పాలనలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వక పోవడంతో పేద, మధ్య తరగతి ప్రజలు లక్షలాది మంది నానా ఇబ్బందులు పడుతున్న విషయం మనందరికి తెలిసేందన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుసగా ఎన్నికల హామీలు అన్నీ నెరవేరుస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు తెల్ల రేషన్ కార్డ్ కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకొని, మీ సేవ వారు ఇచ్చిన రశీదుతో మమ్ములను సంప్రదిస్తే, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహాకారంతో, వారికి ఎలాంటి జాప్యం లేకుండా ప్రభుత్వ విధానాల ప్రకారం తక్షణమే రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా..? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న ప్రజాపాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు వస్తుందని భరోసానిచ్చారు.ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రైతుభరోసా, రూ 2 లక్షల వరకూ రుణమాఫీ ఉద్యోగాల భర్తీ గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేనే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రవేశ పెట్టింద న్నారు. 10 ఏళ్ళ బీఆర్ఎస్ నిరంకుశ పాలన నుంచి విముక్తి జరిగి, కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో పేద,బడుగు, బలహీన వర్గాల వారందరికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు కట్టుబడి ఉందని, దశల వారీగా వాటి అమ లు ప్రక్రియను చేపడుతోందని ఆయన తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500 కు వంట గ్యాస్ సిలిం డర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ యువ వికాసం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు. ఓవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోపిన భారం రూ. 7 లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూనే, కాంగ్రెస్ ప్రభు త్వం రాష్ట్రంలో అభివృ ద్ధి, సంక్షేమ పథకా లను విజయవంతంగా కొనసాగిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 22 లక్షల మంది రైతులకు రూ. 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కు తుందని కొనియాడారు. కొంత ఆల స్యమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీ య భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణి వంటి పథకా లు విజయవంతంగా అమలు చేస్తుందని వినోద్ యాదవ్ స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో ఎంఎంటిఎస్ సేవలు పెంపునకు కృషి చేయాలి

### ఎన్వి.ఎస్.ఎస్. ప్రభాకర్



కాప్రా, మేజర్ న్యూస్: మెట్రో రైల్ చార్జీలు పెరిగిన నేపథ్యంలో హైదరాబాద్ మహానగరంలో ప్రజలు ఎంఎంటిఎస్ రైలు సేవలను సద్వినియోగం చేసుకునేలా రైళ్ల సంఖ్యను పెంచాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ నేడు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారి అరుణ్ కుమార్ జైన్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. రైల్వే అధికారులు ఈ దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేయాలని ఆయన సూచించారు.నగరంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో ఎంఎంటిఎస్ పాత్ర కీలకమని ప్రభాకర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్ఎఫ్సి వద్ద బ్రిడ్జి విస్తరణ, మౌలాలి స్టేషన్ ఆధునీకరణకు కూడా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ముఖ్యంగా, కొత్తగా అభివృద్ధి చెందిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ వద్ద ప్రయాణికులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో జిహెచ్ఎంసి, ఆర్టీసీ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కూడా ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ రైల్వే ఉన్నతాధికారిని కోరారు. ఈ సమావేశంలో ఇతర సంబంధిత రైల్వే ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

## అట్లాంటిస్ దుబాయ్‌లో అవార్డు గెలుచుకున్న భోజన అనుభవాలను సొంతం చేసుకోండి !

హైదరాబాద్,మేజర్ న్యూస్: దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అట్లాంటిస్ దుబాయ్ లో మీ కలినరీ ప్రయాణాన్ని ప్రారంభించండి, ఇక్కడ ఆకర్షణీయమైన రుచులు ప్రతి రెస్టారెంట్ యొక్క సిగ్నేచర్ శైలిని ప్రతిబింబించే,ప్రత్యేకంగా రూపొందించిన మెనూలలో అందుబాటులో ఉంచిన క్లాసిక్ రుచులను కలుస్తాయి. దుబాయ్ రెస్టారెంట్ వీక్ 2025 వేడుకలో భాగంగా ,అట్లాంటిస్ దుబాయ్ లోని ప్రసిద్ధ వేదికలు శుక్రవారం నుండి ఆదివారం నుంచి మే 25 వరకు పరిమిత–సమయ సెట్ మెనూలను అందిస్తున్నాయి. దుబాయ్లోని అత్యంత ప్రసిద్ధ భోజన గమ్యస్థానాలలో 125కి టూ –కోర్స్ భోజనం లేదా ఏఈడి 250కి త్రీ –కోర్స్ విందును ఆస్వాదించడానికి భోజన ప్రియులను ఆహ్వానిస్తు న్నారు. అరియానాస్ పర్షియన్ కిచెన్అవార్డు గెలుచుకున్న సెలబ్రిటీ చెఫ్ కుక్బుక్ రచయిత్ర అరియానా బండి నేతృత్వంలో, అరియానాస్ పర్షియన్ కిచెన్ దుబాయ్ రెస్టారెంట్ వీక్లో




ప్రత్యేకంగా రూపొందించిన లంచ్ డిన్నర్ మెనూలతో చేరింది. ఇరానియన్ వంటకాల గొప్ప వారసత్వాన్ని గౌరవిస్తూ, కాషాన్లోని అరియానా చారిత్రాత్మక కుటుంబ ఇంటి నుండి ప్రేరణ పొందిన స్థలంలో సిగ్నేచర్ వంటకాలను ఆస్వాదించడానికి అతిథులను ఆహ్వానిస్తారు. సువాసనగల స్ట్యూస్ మరియు గ్రిల్డ్ కబాబ్ల నుండి సున్నితమైన సుగంధ ద్రవ్యాలు సాంప్రదాయ పర్షియన్ డెజర్ట్ల వరకు ప్రతి వంటకం ఆతిథ్యం పాక సంప్రదాయం యొక్క రుచిని అందిస్తుంది.

## మౌలాలిలో...జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన ర్యాలీ

### డెంగ్యూ నివారణకు చర్యలు: కార్పొరేటర సునీత శేఖర్ యాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జాతీయ డెంగ్యూ డే సందర్భంగా శుక్రవారం మౌలాలి లో ఎంటమాలజీ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బందితో కలిసి మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...పరిసరాల పరి శుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే డెంగ్యూ అరికట్ట వచ్చునన్నారు. డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారన్నారు. డెంగూ లాంటి విషజ్వరాల వ్యాప్తిని నివా రించేందుకు ప్రజలందరు తమ వంతు బాధ్య తగా సిబ్బందికి సహకారాన్ని అందించాలని కోరారు. నివాస ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మురుగు కాలువల లో నీరు నిల్వ ఉంటే ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. ఇంటి పరి సరాలలో చెత్త లేకుండా చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రీతిక, ఎంటమాలజీ ఏఈ వనజ, షౌకత్, ఆలీం తదితరులు పాల్గొన్నారు.